నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

మంగళవారం | జూన్ 18, 2024 | www.navatelangana.com

మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ

మైనారిటీల సంక్షేమానికి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం బక్రీద్ పండగ సందర్భంగా వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ మట్టెవాడ మిల్స్ కాలనీ ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థన కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ముస్లిం సోదర సోదరీమణులు తనను ఆదరించి



గెలిపించడం వల్లనే తాను నేడు మంత్రి హోదాలో ఈ కార్యక్రమానికి హాజరైనట్లు తెలిపారు. మైనారిటీలకు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో తెచ్చిన రిజర్వేషన్ల వల్ల ఎంతోమంది ముస్లింల జీవితాలు బాగుపడ్డాయని అన్నారు. నేడు సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పునఃరంకిత మవుతుందన్నారు. పలు రంగాలలో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు శాయశక్తుల కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖను ముస్లిం మత పెద్దలు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



పర్వతాల శివాలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని శ్రీపర్వతాల శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి నెలలో ఒక సోమవారం ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు హర్షవర్ధన్ తెలిపారు. సోమవారం జరిగిన అన్నదానం కార్యక్రమం దాతలుగా అంకం శ్యామ్,ఆదండ బిక్షపతి, దొడ్డ రమేష్‌లు ఉన్నారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటికి 100గుడికి చందా రసీదు పుస్తకాలను వితరణ చేశారు. పర్వతాల శివాలయం చుట్టూ ఉన్న గుడుల ప్రాముఖ్యత గూర్చి స్థల పురాణాన్ని ఎంపీటీసీ, కమిటీ సభ్యులు మాడుగుల రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్, చింతల శ్రీనివాస్,దయాకర్, అనుమాండ్ల దేవేందర్, రంగు జనార్దన్, ఎర్రబెల్లి హరికుమార్, ఆకుల దేవేందర్, కుమారస్వామి, రంజిత్ కుమార్, సోమేశ్వరరావు, భద్రునాయక్, సురేష్, మాలోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.



గీత కార్మికుడికి పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని జల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు మెరుగు సంపత్‌గౌడ్ ఈ నెల 13న తాటిచెట్టు నుంచి పై నుండి ప్రమాదవశాత్తు పడి తీవ్ర గాయాలు కావడంతో ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు గంధం భాస్కర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి అంబాల క్రాంతిగౌడ్, సలహాదారుడు మెరుగు బాబు, వెంకన్న సోమవారం పరామర్శించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ, గాయపడిన గీత కార్మికుడి కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

నల్లరేగడి మట్టి అక్రమ రవాణాను నిలిపేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి చెరువుల నుంచి అక్రమంగా తరలిస్తున్న రేగడి మట్టిని వెంటనే నిలిపి వేయాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య సంబంధిత అధికారులను కోరారు. మండల కేంద్రం లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉప్పరపల్లి ఎల్లమ్మ చెరువు లో రేగడి మట్టిని తీసుకోవడానికి సిహెచ్ శివరామకష్ణ 2000 క్యూబిక్ మీటర్ల పర్మిషన్ తీసుకోవడం జరిగిందని, రెండ్రోజుల నుంచి రాత్రి పగలు తేడా లేకుండా రేగడి మట్టిని వందలాది టిప్పర్లతో 4000 క్యూబిక్ మీటర్లు రేగడి మట్టిని తరలించినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోక పోవడంతో తన ఇష్టానుసారంగా రేగడి మట్టిని తరలిస్తున్నాడని ఆరోపించారు.



ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే ఉప్పరపల్లి ఎల్లమ్మ చెరువు నుండి రేగడి మట్టి తరలింపును నిలిపేయాలని ఆయన కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని పేర్కొన్నారు.

బెదిరింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మా తాతల ద్వారా వారసత్వంగా వచ్చిన భూమిని ఆక్రమించు కునేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చట్టపైన చర్యలు తీసుకోవాలని బాధితుడు చిలకలపల్లి రాజు వేడుకున్నారు. సోమవారం మండల పరిధిలోని విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ సర్వే నెంబర్ 555 గల భూమి అందాజ 38గుంటల



భూమిని చెరుకలపెల్లి నరసింహస్వామి వీఆ ర్వోగా విధులు నిర్వహిస్తూ ఆయన పలుకుబడితో నేను చట్టపరంగా కొనుగోలు చేసిన భూమిని ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అంతేగాక నన్ను, నా కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడు. వెంటనే అతనిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు రాజు వేడుకున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో శ్రీ రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం అదే గ్రామానికి చెందిన చింతకాయల రజిత-సాయిలు దంపతులు తమ వంతు విరాళంగా రూ.20,116 ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు యాదవ్, స్థానికులు పాల్గొన్నారు.

గోవధ కేసులో పలువురు అరెస్ట్

నవతెలంగాణ-ఖానాపురం

గోవును వధిస్తున్న కొందరిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై సీహెచ్ రఘుపతి తెలిపారు. మండలంలోని బుధరావుపేట గ్రామంలో గోవును వధిస్తున్నారని పంచాయతీ సెక్రటరీ దోమల రంజిత, కారోబార్ సురేష్ ఇచ్చిన సమాచారం మేరకు ఘటన స్థలాన్ని ఎస్ఐ పరిశీలించి గోవును వధిస్తున్న జాన్ హుస్సేన్‌తో పాటు పలువురిపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి మూగజీవులను హింసిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పర్వతగిరి ఏడీఈ చంద్రమౌళి తెలిపారు. మండల కేంద్రంలోని తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం ఉదయం 10నుండి మధ్యాహ్నం 1వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు.

భగ్గుమంటున్న కూరగాయల ధరలు



సాగుపై ప్రభుత్వ ప్రోత్సాహం కరువు

జిల్లాలో పంటల సాగుకు రైతుల విముకత

ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు

కూరగాయలు కొనలేని స్థితిలో ప్రజలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లాలో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. జిల్లాలో వేసవికాలంలో ఓ వైపు ఎండలు.. మరోవైపు నీటిపారుదల సౌకర్యం లేకపోవడం వల్ల కూరగాయల పంటల సాగుకు చాలావరకు రైతులు ముందుకు రావడంలేదు. దీంతో జిల్లాలో కూరగాయల కొరత అధికంగా ఏర్పడింది. కనీసం రైతులకు కూరగాయల పంటలు పండించాలనే అవగాహన కార్యక్రమాలు నిర్వహించ డంలో సంబంధిత అధికారులు తీవ్రంగా విఫలమయ్యారు. పట్టించుకోవాల్సిన ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేస్తుండటంతో ప్రజలపై మోయలేని భారం పడు తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూరగాయలు పండించే రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం అందించాలి. వారికి అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి కాయగూరల ఉత్పత్తికి తోడ్పాటునందించాలి. ఏదైనా ప్రకతి వైపరీత్యాలు జరిగితే రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వం ఆదుకోవాలి. ఇలాగైతేనే సామాన్యుడికి కూరగాయల ధరలు అందుబాటులో ఉంటాయి.



జిల్లాలో వరంగల్, గీసుగొండ, సంగెం ఐనవోలు, ఆయా మండలాల్లో బోరు బావులున్న రైతులు నామమాత్రంగా కూరకాయలు సాగు చేస్తున్నారు. అయితే ఎండలు బాగా ఉండటంతో పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్రం నష్టపోతున్నారు. దీంతో కూరగాయల మార్కెట్‌కు దిగుమతి కాకపోవడంతో కూరగాయల కొరత తీవ్రంగా ఏర్పడింది. కూరగాయల రేట్లు భారీగా పెరిగాయి. అయితే జిల్లాలో రైతులు కూరగాయల పంటలు పండించక పోవడంతో ఇతర రాష్ట్రాల నుండి కూరగాయలను దిగుమతి చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. అందువల్లే కూరగాయల ధరలు మండుతున్నాయి.

ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు

జిల్లాలో సరిపడ కూరగాయలు అందుబాటులో లేకపోయేసరికి తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మదనపల్లి, కర్ణాటక బార్డర్‌ల నుండి టమాటను దిగుమతి చేసుకుంటున్నారు. రాజమండ్రి, నల్గొండ, బోయినిపాలి, ఒంటిమాడిపాల్లి దొండకాయ, కర్నూల్ నుండి ఉల్లిగడ్డ వరంగల్ మార్కెట్‌కు వస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యుడు కొనలేని పరిస్థితి నెలకొంది.

వరంగల్ మార్కెట్‌లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి.

కిలో టమాట రూ.50, పచ్చి మిర్చి రూ. 60-80, బెండకాయ రూ.40, దొండకాయ రూ.40, బీరకాయ రూ.80, గోరుచిక్కుడుకాయ రూ.60, చిక్కుడుకాయ రూ.70, కాకరకాయ రూ.60, దోసకాయ రూ.60, క్యారెట్ రూ.100, క్యాబేజీ రూ.40, క్యాప్సికం రూ.140, బీన్స్ 80, కాలిఫ్లవర్ రూ.70, చామగడ్డ రూ.50, బీట్ రూట్ రూ.70, మునక్కాయ రూ.100, పాలకూర రూ. 60, తోట కూర రూ.40, కలగూర రూ.40, గంగవల్లి కూర రూ.60,చుక్కకూర రూ.60, కోతిమీర రూ .150,పుదీనా రూ. 120, మెంతి రూ. 150, కరివేపాకు రూ.60లకు ధరలకు అమ్మడంతో ఐదువందల రూపాయల మార్కెట్‌కు పట్టుకపోతే చేతి సంచిలోకి సగం కూడా రావడం లేదని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ ప్రభుత్వం కూరగాయల ధరలను నియంత్రించాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కూరగాయల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహించాలి



కూరగాయలు పండించే రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలి. వ్యవసాయానికి అవస రమైన పరికరాలను ప్రభుత్వం రాయితీ విధానంలో అందజేయాలి. కూరగాయలను పండించే రైతులకు ప్రభుత్వం నుంచి రుణాలు అందించాలి. ఏదైనా ప్రకతి వైపరీత్యాలు జరిగితే రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ప్రభుత్వం ఆదు కోవాలి. పంటలను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలి.

కొంగర వరుణ్ (అర్బీఐ అవగాహన సాధన సమితి)

కూరగాయల ధరలు నియంత్రించాలి



వరంగల్ కూరగాయల మార్కెట్లో కూరగాయలు తక్కువ ధరకు వస్తాయని వెళితే మార్కెట్లో విపరీతంగా కూరగాయల ధరలు మండుతున్నాయి. అందువల్ల రూ. 500లకు కూరగాయలు చేతి సంచికి సగం కూడా రావడం లేదు.ఈ వారం రోజులనే ధరలు రెండింతలు పెరిగాయి. ఇప్పటికైనా ధరలు నియంత్రించి సామాన్య ప్రజలకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండేలా చూడాలి.

(ముప్పిడి కుమారస్వామి చారబౌలి)

ఎక్కువ ధరకు దిగుమతి చేసుకుని నష్టపోతున్నాం



ప్రజలకు కూరగాయలు అందించేందుకు ఎక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నాం. అయితే ధరలు అధికంగా ఉండటంతో ప్రజలు కూరగాయలను కొనేందుకు విముఖత చూపక పోవడంతో మేము దిగు మతి చేసుకున్న కూరగాయలన్నీ పాడైపోతున్నాయి. దీంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ఇప్పటికైనా కూర గాయల ధరలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలి.

గవినోళ్ల పార్వతీరెడ్డమ్మ (కూరగాయల వ్యాపారి)

మట్టి అక్రమ రవాణాను అడ్డుకున్న స్థానికులు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ శివారు అక్కకుంట నుంఎతీ గత కొన్ని రోజులుగా అక్రమంగా తరలిస్తున్న మట్టిలారీలను సోమవారం అంబేద్కర్ నగర వాసులు అడ్డుకుని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది అక్రమార్కులు తమ లాభార్జనే ధ్యేయంగా పెట్టుకుని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇటుక బట్టీలకు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, రోడ్లపై లారీలను అతి వేగంగా పోతున్నాయని, ప్రమాదాలు జరిగే అవకాశాలు ప్రజలను ఆరోపించారు. మట్టి అక్రమ మాఫీయాపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేయక పోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.మట్టి రవాణా యథేచ్ఛగా జరుగుతున్నా పట్టించుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, అక్రమార్కుల నుండి పెద్ద మొత్తంలో ముడుపులు ముట్టినట్లుగా స్థానికులు అనుమానాలు వ్యక్తం



చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మట్టి తరలించే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ

నవతెలంగాణ-సంగెం

మండలంలోని మొండ్రాయి జెడ్పీహెచ్ఎస్ 1998-99బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయుడు పాఠశాలకు కంప్యూటర్‌ను బహూకరించారు. సోమవారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోగా రిటైర్డ్ హెచ్ఎం సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాటి రోజులను స్మరించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు పూర్వ ప్రధానోపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వరంగల్‌లో ట్రాఫిక్ పోలీసు విభాగంలో విధులు నిర్వహిస్తున్న పూర్వ విద్యార్థి యార రవి విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చినందున ఆయనను తోటి పూర్వ విద్యార్థులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అనుముల రఘు, మేరుగు అనీల్, గడ్డం రాజు, సింగిరెడ్డి వెంకటేశ్వర్లు, గొడిశాల



రుద్రమదేవి, జ్యోతి, అనిత, సుజాత, అరుణ, శ్రీలతతో పాటు 30మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు తొలకరి మిగిల్చిన నష్టం

విత్తుకున్నా.. మొలకెత్తని విత్తనాలు

పెట్టుబడులతో నష్టపోతున్న రైతులు

నవతెలంగాణ-దామెర

దామెర మండలంలో 15రోజుల క్రితం పడిన వర్షానికి 90 శాతం మంది రైతులు పత్తి విత్తనాలను నాటారు అప్పటినుండి నేటి వరకు వర్షాలు జాడ లేకుండా పోవడంతో మండలంలో రైతులు నాటిన విత్తనాలు సగం వరకు కొన్ని క్షేత్రాల్లో మొలవగా మరికొన్ని క్షేత్రాల్లో పదును సరిపోక మొలకెత్తలేదు. దీంతో రైతులు విలవిలలాడుతున్నారు. అప్పోసప్పో చేసి దుక్కులు దున్నే విత్తనాలు కొనుగోలు చేసి నాటడంతో తిరిగి విత్తనాలు నాటాల్సిన పరిస్థితులు రావడంతో లబోదిబోమంటున్నారు. కొందరు రైతులు తొలకరి వర్షానికి నాటడం వలన మొలక శాతం ఎక్కువగా వస్తుందని,



దీంతో పాటు కూలీల కొరత ఎక్కువగా ఉండటంతో ముందస్తుగానే దుక్కిలో వేయటం వలన ఖర్చులు తగ్గించుకోవచ్చని చూసిన రైతులకు అసలుకే మోసం వచ్చినట్లు అయింది. వర్షం జాడ లేకుండా పోవడంతో క్షమా పరిస్థితులు అలుము కోవడంతో రైతన్నలు దిగాలు పడుతున్నారు. అటు వాతావరణ శాస్త్రవేత్తలు సైతం ముందస్తు వర్షాలు ఉన్నాయని రుతూ పవనాలు తెలంగాణలోకి ప్రవేశించాయని చెప్పిన నేపథ్యంలో రైతులు ఆశతో విత్తనాలను నాటారు నాటిన దగ్గర నుండి రుతుపవనాలు వెనక్కి తగ్గడంతో వర్షాలు లేకపోవడంతో పాటు మండలంలో రైతుల కు కావలసిన బ్రాండెడ్ కంపెనీ విత్తనాల కోరుత ఉన్నప్పటికీ మార్కెట్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్నప్పటికీ కూడా కంపెనీ విత్తనాలనే ఎక్కువగా రైతులు నాటారు కొందరు రైతులు తమకు నమ్మకమైన విత్తనాలను ఎక్కువ ధరకు కొనుగోలు చేసి నాటినట్లు తెలిపారు. వ్యవసాయ నిపుణులు ఒకటి రెండు వర్షాలు కురిసిన తర్వాతనే విత్తనాలు నాటాలని సూచించినప్పటికీ రైతులు ముందస్తుగా నాటడం వలన తిరిగి విత్తనాలను కొనుగోలు చేసి విత్తాల్సిన పరిస్థితిలు ఎదురైనట్లు వాపోతున్నారు.

పదెకరాల్లో మొలకెత్తని విత్తనాలు : పలకల సాంబశివరెడ్డి (రైతు ఓగులా పూర్)


పత్తి విత్తనాలను 10 ఎకరాలు నాటాను 5 ఎకరాలు కౌలుకు తీసుకుని 5 ఎకరాలు సొంత భూమి ఐదు ఎకరాలలో 70శాతం మొలకలు వచ్చినవి మిగతా 5ఎకరాలలో పదును సరిగా లేకపోవడంతో విత్తనాలు మొలవలేదు తిరిగి విత్తనాలను నాటాల్సిన పరిస్థితి ఎదురైంది. వర్షాలు ఇప్పటివరకు లేకపోవడంతో విత్తనాలు మొలవలేదు ఇప్పటి వరకు దుక్కులకు ట్రాక్టర్లకు విత్తనాలకు కూలీలకు ఎక్కువ డబ్బులు ఖర్చు అయినవి. మళ్లీ విత్తనాలు తీసుకురావాలంటే ఖర్చుతో కూడుకొని ఉన్నది.

అంతర్జాతీయ వేద జ్యోతిష్య సమ్మేళనానికి ఆహ్వానం

జ్యోతిషవాస్తు బ్రహ్మ శ్రవణ్ శాస్త్రికి దక్కిన అవకాశం

నవతెలంగాణ-నెక్కొండ

ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఐవిఎఫ్ఎ ఆధ్వర్యంలో ఈనెల 23న న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ వేద జ్యోతిష సమ్మేళనానికి వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన జ్యోతిషవాస్తు బ్రహ్మ బూరుగుపల్లి శ్రావణ్ శాస్త్రికి ఆహ్వానం అందింది. ఇంటర్నేషనల్ వేదిక్ ఆస్ట్రాలజీ ఫెడరేషన్ యుఎస్, ఇండియా చార్టర్లు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మేళనంలో పాలొనేందుకు అవకాశం దక్కిందని, న్యూఢిల్లీ లోని ప్రఖ్యాత ఇంటర్నేషనల్



హెూటల్ రాడిసన్ బ్లూలో నిర్వహించనున్న ఈ సదస్సుకు దేశ, విదేశాల నుండి వేద జ్యోతిష పండితులు హాజరవుతున్నారన్నారు.ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ప్రజలకు ఎదురవుతున్న సవాళ్లకు జ్యోతిష శాస్త్రం తమ పరిధిలో నూతన పరిష్కారాలు కనుగొనే దిశగా చర్చలు సాగనున్నాయన్నారు. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయంలో 2006- 08లో ఎంఏ జ్యోతిష్య శాస్త్రం అభ్యసించిన శ్రవణ్ శాస్త్రి అప్పటినుండి ప్రొఫెషనల్ ఆస్ట్రాలజర్‌గా సేవలందిస్తున్నామని, వివాహ సమయం- జ్యోతిష ప్రభావం అనే అంశంపై పరిశోధనాత్మక వ్యాసాన్ని సమర్పించారు. జాతక సమస్యలు -జ్యోతిష్య పరిష్కారాలు (ఆస్ట్రాలజికల్ రెమెడీస్) అనే అంశంపై తర్ఫీదు పొందుతున్నారు.


శ్రావన్ శాస్త్రీ ప్రస్తుతం నెక్కొండ మండలం అప్పలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. తెలంగాణ ప్రాంతం నుంచి ఢిల్లీ సదస్సుకు హాజరవుతున్న నలుగురిలో తనకు ఒక్కరిగా అవకాశం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తనకు ఈ అరుదైన అవకాశం కల్పించడంలో సహకరించిన నిర్వాహకులకు శనివారం శ్రవణ్ పత్రికా ముఖంగా కతజ్ఞతలు తెలిపారు. న్యూఢిల్లీలో ఈ నెల 21,22వ తేదీలలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో తమ బందం పాల్గొననున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ జ్యోతిష్య సమ్మేళనానికి హాజరవుతున్న ఎంపికైన శ్రవణ్ కుమార్ వేద పండితులు వెంకట నరసింహశాస్త్రి, అనుముల గోపాలకష్ణశర్మ , సురేష్, నాగులు అభినందించి ప్రశంసించారు.

నెక్కొండ మార్కెట్ చైర్మన్‌గా హరీష్‌రెడ్డి

చైర్మన్‌తో పాటు 17మంది సభ్యుల నియామకం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నెక్కొండకు చెందిన సీనియర్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ తరపున ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. మార్కెట్ చైర్మన్‌తో పాటు 17మంది సభ్యులను కమిటీగా నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ సభ్యులుగా బొమ్మెరబోయిన రమేష్, రావుల మైపాల్ రెడ్డి, తాళ్లూరి నర్సింహస్వామి, దొడ్డ విజయ్, ఎండీ ఖలీల్,



దూదిమెట్ల కొమరయ్య, కున్సోత్ నిజాం, ఎడ్ల నరేష్‌రెడ్డి, జముల సోమయ్య, కొత్తపల్లి రత్నం, మామిడ్ల మల్లయ్య, సమ్మెట శ్రీనివాస్, కందిక సుమలత తోపాటు సూరిపల్లి సొసైటీ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, పశు సంవర్ధకశాఖ సహాయ సంచాలకులు, నెక్కొండ గ్రామ ప్రత్యేక అధికారి సభ్యులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ తో పాటు జిల్లా, రాష్ట్ర కమిటీకి కతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ అభివద్ధితో పాటు రైతులకు సత్వర సేవలు అందించేలా కమిటీ కషి చేస్తుందని చైర్మన్ చెప్పారు.

విద్యుత్ ఇబ్బందులు రానీయవద్దు : సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ-ఎల్కతుర్తి



వినియోగదారులకు విద్యుత్ ఇబ్బందులు రానీయకుండా తగుచర్యలు తీసుకోవాలని టీజీఎన్‌పీడీసీ ఎల్ సీఎండి కర్నాటి వరుణ్‌రెడ్డి అన్నారు. హన్మకొండ రూరల్ డివిజన్ పరిధిలోని ఎల్కతుర్తి సెక్షన్‌కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రజావాణి కార్యక్రమానికి సీఎండీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే విద్యుత్ వినియోగదారులందరికి ఇంతటి బృహత్కరమైన కార్యక్రమాన్ని చేపట్టినందుకు సీఎండీని వినియోగదారులు అభినందించారు. విద్యుత్ వినియోగదారులందరూ ఈ విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోపరుచుకోగలరని కోరారు. విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం కొరకు టీజీఎన్పీడీసీఎల్ 16 సర్కిళ్ల పరిధిలోని అన్ని ముఖ్యకార్యాలయాల్లో సర్కిల్ ఆఫీస్, డివిజన్ ఆఫీస్ , ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్‌లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డివిజన్ ఆఫీస్, ఈఆర్వో, సబ్ డివిజన్ ఆఫీస్, సెక్షన్ ఆఫీస్‌లలో ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి 1గంట వరకు, సర్కిల్ ఆఫీస్ లో అదేరోజు మ ధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. వినియోగదారులకు మరింత చేరువలో ఉద్యోగస్తులు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కార వేదికగా విద్యుత్ ప్రజావాణి అవు తుందని సీఎండీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీఎండీ వెంట హన్మకొండ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె. వెంకటరమణ, డిఈ (టెక్నికల్), కె.అనిల్‌కుమార్, ఏడిఈ పైడయ్య, ఏఈ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సురేఖను కలిసిన కలెక్టర్లు

నవతెలంగాణ-హసన్‌పర్తి



నూతనంగా హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లుగా నియమితులైన ప్రావీణ్య, సత్య శారదా దేవిలు సోమవారం మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. ఆర్అండ్‌బీ అతిథి గృహంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్లను అభినందించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల సమగ్ర అభివృద్ధికి శక్తి వంచనలేకుండా పాటుపడాలని కోరారు. జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు సకాలంలో అందేలా సీఎం రేవంత్‌రెడ్డిని కోరతానని మంత్రి హామీ ఇచ్చారు.

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం హైదరాబాద్‌లో 2024-25 విద్యా సంవత్సరానికిగాను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సివిల్ సర్వీస్ ఉచిత శిక్షణకు ప్రవేశా నికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖా సంచాలకులు డాక్టర్ కె.జగన్‌మోహన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రిలిమినరీ పరీక్షకు 33జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బిసి మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం రూ.3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే 2024 జూన్ 17 నుండి 2024 జూలై 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 2024 జూలై 27న ఎంపిక పరీక్షా నిర్వహించి ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్థులకు ప్రవేశం కల్పించి సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అర్హులైన అభ్యర్థులు ప్రభుత్వం కల్పించిన సదవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఒగ్గు కథ ద్వారా బడిబాట ప్రచారం

నవతెలంగాణ-నడికూడ



ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులను చేర్పించాలని తల్లి దండ్రులకు అర్థమయ్యే రీతిలో ప్రభుత్వ పాఠశాలల గొప్పతనాన్ని తెలియజేస్తూ మండలంలోని చర్లపల్లిలో ఒగ్గుకథతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ, రెండు జతల యూనిఫాం పంపిణీ, మధ్యాహ్న భోజనం, వారానికి మూడుసార్లు గుడ్లు, వారానికి ఒకసారి వెజ్ బిర్యానీ, అహ్లాదకరమైన తరగతి గదులు, విశాలమైన ఆట స్థలం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులచే విద్యాబోధన ఆంగ్లమధ్యమంలో జరుగుతుందని వారి పాట రూపంలో సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా కథ చెబుతుండడంతో ప్రజల్లో పెద్దఎత్తున చర్చ జరుగుతుంది. ఒగ్గు కథ ద్వారా బడిబాట ప్రచారాన్ని, వినూత్నరీతిల్లో ప్రచారం చేస్తున్న బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను నమోదు చేసే కార్యక్రమాన్ని చేపట్టిన అచ్చు సుదర్శన్‌ను పిఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఫలిత శ్రీహరి, వరంగల్ జిల్లా పిఆర్ టియు అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గఫార్, ప్రతినిధులు మొడెం రాజేందర్ బాబు, గొల్ల రాజకుమార్, తల్లిదండ్రులు అభినందించారు.

విద్యుత్ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలి

- విద్యుత్ ఏఈ విశ్వప్రసాద్

నవతెలంగాణ-నడికూడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా వాణి కార్యక్రమాన్ని సోమవారం నడికూడ మండలకేంద్రంలోని 32/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో మండల ఏఈ.విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుత్ వినియోగదారులు, రైతులు, వారి సమస్యలను ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు స్థానిక సబ్ ఇంజనీర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. దీని ద్వారా విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో లైన్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, విద్యుత్ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి నాగూర్ల పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



శాయంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు పొడిశెట్టి గణేష్ తల్లి రాజేశ్వరి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. సోమవారం ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వరరావు సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, దుంపల మహేందర్‌రెడ్డి, అడుప ప్రభాకర్, చల్లా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

చెస్ టోర్నమెంట్‌లో విజేతగా వరంగల్ ట్రాన్స్‌కో టీం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



సూర్యాపేటలో నల్గొండ ఆపరేషన్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన టీజీ ట్రాన్స్‌కో, డిస్కమ్స్ ఇంటర్ సర్కిల్ కబడ్డీ, చెస్ టోర్నమెంట్ 2024-25 పోటీలలో చెస్ టీమ్ ఈవెంట్‌లో ఓఎంసీ వరంగల్ టీజీ ట్రాన్స్‌కో ఓవరాల్ టీం ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచారు. ఈ టోర్నీలో అసిస్టెంట్ ఇంజనీర్లు పి.రాకేష్‌గౌడ్, పుల్యాల రాజిరెడ్డి, ఆర్టిజన్ గ్రేడ్-1 బోరేవంచ రంగారావు, ఆర్టిజన్ గ్రేడ్-2 తీగల కళ్యాణ్, మురళి, శ్రీనివాసరెడ్డి జేఎల్ఎం పాల్గొన్నారు. సింగిల్స్‌లో వరంగల్ ట్రాన్స్‌కోకు చెందిన పి.రాకేష్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ విజేతగా నిలిచారు. వచ్చే నెలలో నిర్వహించే జాతీయస్థాయి చెస్ టోర్నమెంట్‌కు సెలెక్ట్ అయ్యాడు. ఈ సందర్భంగా వరంగల్ ట్రాన్స్కో జోనల్ చీఫ్ ఇంజనీర్ శ్రీరామ్ కుమార్, వరంగల్ సర్కిల్ సూపర్టెండింగ్ ఇంజనీర్ బి.చంద్రశేఖర్ విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ స్పోర్ట్స్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జాయింట్ సెక్రెటరీ రాజిరెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్, ట్రెజరర్ కందికొండ మోహన్, జూనియర్ పర్సనల్ ఆఫీసర్, శ్యాంప్రసాద్,అసిస్టెంట్ఇంజనీర్ స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్స్ పాల్గొన్నారు.

అందరికి అందుబాటులో వైద్య సేవలు అందించాలి





- మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పేదలందరికి వైద్యులు వ్యాపార దృష్టితోకాకుండా సేవా దృక్పథంతో వైద్యం అందించేందుకు ముందుకు రావాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్కలు అన్నారు. సోమవారం హనుమకొండ చౌరస్తా పద్మాక్షి గుట్ట వైపువెళ్లే దారిలో ఏర్పాటు చేసిన బంధన్ ఆసుపత్రిని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుకుని విదేశాలకు వెళ్లకుండా స్వంత ప్రాంతంలో ఉన్నత వర్గాలతో పాటు పేదలకు వైద్యం అందించాలన్న ఆశయంతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి అందరికి అందుబాటులో ఉంచాలని చెప్పారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్పొరేట్ వైద్యం అందించి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు వెళ్లే అవకాశం లేకుండా వైద్యం అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ లక్ష్మణ్, శ్రీవాని, నవీన్‌రెడ్డి, ప్రియదర్శినిరెడ్డి, రమేష్ గౌడ్, జయశ్రీ గౌడ్, త్రినాథ్ గౌడ్, మౌన గౌడ్‌లను మంత్రులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ దాస్, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ పోలా నటరాజ్, డాక్టర్ సుధాకర్, డాక్టర్ ఉదయ్ సింగ్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ భీమగాని లక్ష్మీనారాయణ, డాక్టర్ కాళీప్రసాద్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, వీకే.వేణుగోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎర్రగట్టు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు ఐఆర్‌సీఎస్ ప్రశంసా పత్రం

నవతెలంగాణ-హసన్‌పర్తి



తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక రక్తదానం చేసనందుకు ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సాక్ ఎన్ఎస్ఎస్ విద్యార్థుల బృందంకు ఐఆర్‌సీఎస్ నుండి ప్రశంసాపత్రం లభించినట్లు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఆర్‌సీఎస్ వరంగల్‌కు 1226 యూనిట్ల రక్తాన్ని కిట్స్ వరంగల్ విద్యార్థులు అందజేసినందుకు తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రం లభించినట్లు ఆయన తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో ఇది అత్యధిక యూనిట్ల రక్తదానం చేసి నందుకు మంత్రి ప్రభాకర్ ఔత్సాహిక విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారని అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ బ్రాంచ్ హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ ప్రశంసా పత్రాన్ని కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ క్లబ్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్, వరంగల్ (కిట్స్ డబ్ల్యు) విద్యార్థుల తరఫున కిట్స్ వరంగల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, డాక్టర్ ఎ హెచ్.సతీష్ చంద్ర అందుకున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా జూన్ 14, 2024న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తెలంగాణ బ్రాంచ్ దీనిని నిర్వహించిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త, కేయూ వరంగల్ ప్రొఫెసర్ ఈసం నారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సిహెచ్.మదన్ మోహన్‌రావు, ఐఆర్సియస్ రాష్ట్ర ఈసి సభ్యులు ఈ వి.శ్రీనివాసరావు, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి డాక్టర్ డి.ప్రభాకరాచారి, కిట్ సభ్యులందరూ కిట్స్ వరంగల్ ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ఫిజిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్.సతీష్‌చంద్రని, అదనపు పిఓ యస్.భార్గవిని ఎన్ఎస్ఎస్ విద్యార్థి ప్రతినిధులని ప్రశంసా పత్రాన్ని సాధించినందుకు అభినం దించి ప్రశంసించారు.

మండలాల్లో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



నవతెలంగాణ-ఆత్మకూర్

మండలంలోని ఆత్మకూర్, హౌజుబుజుర్గు, కటాక్షపూర్, అక్కంపేట, మల్కపేట ,చౌళ్ళపల్లి, గూడెప్పాడ్, గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వ దిన వేడుకలను అత్యంత వైభవంగా సంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలు ధరించి ఈద్గాల వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థన నిర్వ హించారు. మత గురువులు బక్రీద్ విశిష్టతను ముస్లిం సోదరులకు వివరించారు. అనంతరం ఒకరికొకరు బక్రీద్ పండుగ శుభాకాం క్షలు తెలియజేసు కున్నారు. దీనినే ఖుర్బానీ అంటారు త్యాగానికి ప్రతిగా బక్రీద్ పండుగను నిర్వహించడం జరుగుతుందని మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి బాబు మీయా అన్నారు. ఆయన గూడెప్పాడ్ గ్రామం ఈద్గా లో సామూహిక ప్రార్థనలు పాల్గొన్నారు.

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. శాయంపేట బీసీ కాలనీ సమీపంలో ఈద్గా మైదానంలో సోమవారం మత గురువు అబ్దుల్లా నేతత్వంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు అలాయ్‌బలాలై చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమాలు ముస్లిం సోదరులు ఎండి రాజమహమ్మద్, అంకుశవలి, సర్వర్, కరీముద్దీన్, సాదిక్, అనీఫ్, రఫీ, జానీషైదా పాల్గొన్నారు.

ఫాంపాండ్స్ నిర్మాణాలకు ప్రత్యేక చర్యలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఫాంపాండ్స్ నిర్మాణాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ప్రా జెక్టు డైరెక్టర్ ప్రత్యేక చర్యలు తీ సుకుంటున్నారు. ఈ ఏడాది భూ గర్భజలాలు తగ్గుముఖం పట్టి యాసంగి సీజన్లో బోరుబావులు అడుగంటి చాలా చోట్ల పంటలు ఎండిపోయాయి. భూగర్భజలాలను పెంచేం దుకు తగిన చర్యలు ఇప్పటి నుంచే తీసుకోవడానికి డీఆర్‌డీఓ ఫాంపాండ్ల నిర్మాణాలపై దృష్టి సారించారు. జిల్లావ్యాప్తంగా రైతులకు అవగాహన కల్పించి వారి పంటపొలాల్లో ఉపాధిహామీపథకం కింద వీటి నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీడీవోలకు ఆదేశాలు జారీ చేశారు. వీలైనన్నీ ఫాంపాండ్ నిర్మాణాలు చేపట్టడానికి అధికారులు కరసరత్తు చేస్తున్నారు. క్షేత స్థాయిలో వివరాల సేకరణలో సిబ్బంది నిమగ్నమయ్యారు.

క్రియాశీలక కూలీల భూముల్లోనూ..

హనుమకొండ జిల్లాలో మొత్తంగా 1,16,865 లక్షల జాబ్ కార్డులు ఉన్నా యి. ఇందులో 2,28,068 మంది కూలీలు క్రియాశీలకంగా ఉపాధి పనులకు హాజరవుతారు. ఉపాధి పనులకు రెగ్యులర్ హాజరయ్యే కూలీలకు చెందిన భూముల్లో ముందుగా పాంపాండ్స్ నిర్మించాలని జిల్లా యంత్రాంగం ప్రణాళికలు రూపొందించి క్రియాశీలక కూలీల్లో ఎంతమందికి భూములు ఉన్నాయి. వాటి విస్తీర్ణం ఎంత అనే వివరాలను సేకరిస్తున్నారు. ఫాంపాండ్స్ నిర్మాణాలతో తను భూమి కోల్పోతామనే భావన చాలా మందిలో ఉండగా వారికి ఫాంపాండ్‌ల ఆవశ్యకతను వివరిస్తున్నారు. రెండేళ్ల కిందట జిల్లావ్యాప్తంగా సుమారు మూడు వేల ఫాంపాండ్స్ నిర్మించారు. ఈ విషయంలోనూ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రైతులకు ప్రత్యా మ్నాయ ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఫాంపాండ్‌లోచేపల పెంపకం చేపట్టడం వల్ల అదనపు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోనున్నారు.

రైతులకు అవగాహన పెంచేలా

ప్రతి రైతు తనకున్న వ్యవసాయ భూమిలో ఖచ్చితంగా ఒక ఫాంపాండ్ నిర్మించుకోవాలని భూగర్భజలశాఖ అధికారులు సూచిస్తున్నారు. రైతులు మాత్రం ఆసక్తి చూపడం లేదు. దీంతో గ్రామాల్లో రైతుల వివరాలను ముందుగా సేకరించి వారికి ఫాంపాండ్ల ప్రయోజనాలను అధికారులు వివరిస్తారు. ఆ తర్వాత ముందుకు ఆసక్తి ఉన్న వల్ల కలిగే వచ్చిన రైతుల భూముల్లో నిర్మాణాలు చేపడుతారు. వాస్తవానికి రైతు భూవిస్తీర్ణంలో పదిశాతం భాగంలో పాంపాండ్ లేదా కందకాలను నిర్మించుకోవడం ఉత్తమం.

వర్షం నీటిని వీలైనంత ఎక్కువగా భూమిలోకి పంపించే విధంగా చేయడంతో భూగర్భజలాలు స్థిరంగా ఉంటాయి.

గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి

నవతెలంగాణ-ధర్మసాగర్

తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ సర్పంచ్ల పదవి కాలం 2023 ఫిబ్రవరి మాసంలో ముగిసింది. ఈ పదవి కాలం ముగియడంతో వెంటనే సర్పంచ్ ఎన్నికలు ప్రభుత్వం నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి గత నాలుగు నెలలుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చందంగా కుంటుపడింది. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఇంటి నిర్మాణ అనుమతులు, స్థిరాస్తుల మార్పిడి అనుమతులు, ఇంటి నీటి పన్నుల వసూల లెక్కల నిర్వహణ కొత్తగా అభివద్ధి పనులు చేపట్టే వీలు లేకుండా పోయింది. గ్రామ పంచాయతీలకు వచ్చే ఆదాయము తగ్గుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ ని సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వము ప్రజలకు ఇచ్చినటువంటి ప్రధాన ఆరు గ్యారెంటీ హామీలు పూర్తిగా అమలు చేయకపోవడంతో సర్పంచి ఎన్నికలను నిర్వహిస్తే మెజార్టీ సర్పంచి స్థానాలను గెలువ లేము అనే ఆలోచన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. దీంతో ఎన్నికల నిర్వహణ జాప్యం కారణంగా గ్రామాలలో అభివద్ధి కుంటుపడుతుంది.సర్పంచ్ పదవి కాలాన్ని పెంచాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి. అయినా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తూ కాలయాపన చేస్తుంది. ప్రభుత్వ పనుల తీరు తో పాటు రిజర్వేషన్లు గత ప్రభుత్వం చేసిన యధాతధంగా ఉంచి ఎన్నికలు నిర్వహిస్తారా,లేదా ఆ రిజర్వేషన్లు కొనసాగించకపోతే ఈ కారణం చేత ఎన్నికల నిర్వహణ పూర్తిగా జాప్యం జరుగుతుందని విశ్లేషకులు విమర్శిస్తున్నారు. కేవలం సర్పంచ్ ఎన్నికలు రిజర్వేషన్ల ఆధారంగానే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారము 42 శాతం పెంచాలని కొన్ని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఆ డిక్లరేషన్ ప్రకారంగా నిర్ణయాలు తీసుకుంటే ఈ సర్పంచ్ ఎన్నికల నిర్వహణ జాప్యం జరగవచ్చు ఇది ముమ్మాటికి నిజం. దీనిపై కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం సత్వర నిర్ణయం తీసుకునే అవసరం ఎంతైనా ఉందని చెప్పకనే చెప్పవచ్చు. సర్పంచుల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఇన్ని సమస్యలు ఉంటే,స్థానిక నేతలు ప్రతిపక్ష నేతలు సర్పంచ్ల ఆశావాహులు అయోమయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సర్పంచుల ఎన్నికలను సకాలంలో గ్రామాల్లో నిర్వహించకపోవడంతో కార్యదర్శిల మీద సిబ్బందిపై గ్రామాలలో ఉన్న సమస్యలు పరిష్కరించలేక సరియైన సమాధానాలు చెప్పలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే సర్పంచ్ల ఎన్నిక నిర్వాహనకు తగిన ఏర్పాట్లు చేయాలని మేధావులు,రాజకీయ,విశ్లేషకులు,ప్రజలు కోరుతున్నారు.

కేయూ క్రాస్‌రోడ్‌లో వర్ష క్లినిక్ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ నగరంలో కేయూ క్రాస్ రోడ్ కంద కట్ల కాంప్లెక్స్‌లోనూతన హంగులతో వర్షాక్లినిక్ సోమవారం ప్రారంభించడం జరిగింది. వర్ష క్లినిక్ నిర్వాహకులు మెరుగు రాజకుమార్ మాట్లాడుతూ మా క్లినిక్‌లో ప్రముఖ వైద్య నిపుణులచే ప్రతి ఒక్కరికి ఉచిత కన్సల్టేషన్ చూడబడును. క్లినిక్‌లో ఎప్పుడు డాక్టర్ రాకేష్ బింగి జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటిలిస్ట్, డాక్టర్ వై.వేణుగోపాల్ రెడ్డి పిల్లల వైద్య నిపుణులు క్లినిక్‌లో ముఖ్యంగా బీపీ, షుగర్, థైరాయిడ్, అస్తామా, టీబి ఫిట్స్, మూర్ఛ వ్యాధి గుండెజబ్బులు, అల్సర్, కాళ్లవాపులు, తలనొప్పి, తల తిమ్మిరి, జ్వరాలు, మలేరియా, టైఫాయిడ్, పచ్చకామర్లు, డెంగు వైరల్, జ్వరాలు శరీరంలో ఏదైనా కణతులు ఫైల్స్ ఫిషర్ పిష్టుల వెరికోస్, విన్స్, పుండ్ల గాయాలు హెర్నియా, హైడ్రోసిల్ వెరికోసిల్ తదితర వ్యాధులకు వైద్యసేవలందిస్తారన్నారు. ఫార్మసీ ల్యాబ్ ఈసీజీ ఫెసిలిటీస్ అందించబడుతుంది. మర్ని వివరాలకు నెంబర్‌లో 9849846536లో సంప్రదించాలన్నారు.

అక్రమ కేసులకు భయపడేది లేదు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



బీఆర్ఎస్ విద్యా ర్థి భాగం బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో కాకతీయ కళా తోరణాన్ని తెలంగాణ రాజముద్ర నుండి తొలగించడాన్ని నిరసిస్తూ జూన్ 1వ తేదిన చేసిన కార్యక్రమానికి గాను కాకతీయ యునివర్సిటీ పోలీసులు అక్రమంగా కేసునమోదు చేసి అరెస్టు చేసి, సొంత పూచికత్తుపై విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అక్రమ కేసులకు భయపడేది లేదని, ప్రజాస్వామ్యపద్ధతిలో నిరసన చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని, ఇది ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని, కాకతీయ కళాతోరణం పైన మాట్లాడే స్వేచ్ఛ ఇక్కడి ప్రజలకు లేదా? కాకతీయ కళా తోరణం జోలికి వస్తే ఊరుకునేది లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ విడుదల చేయాలని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలకు ప్రశంస పత్రాలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలుగా ప్రచారం చేసుకుంటున్నారని, ఇంటర్వ్యూలో సైతం ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

నిరుద్యోగ యువతకు నోటిఫికేషన్ వచ్చే వరకు టిఆర్ఎస్వి విద్యార్థి విభాగం పోరాటం చేస్తుందని అన్నారు. విద్యార్థి నాయకులు బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్య కిరణ్, రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పిల్లల నాగరాజ్, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి లను అరెస్ట్ చేయగా వారు సొంత పూచికత్తు పైన విడుదలయ్యారు.విద్యార్థి నాయకులకు మద్దతుగా నిలిచిన బి ఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు వినోద్, ఉపాధ్యక్షులు కిరణ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

హలో మాదిగ ఛలో వరంగల్

నవతెలంగాణ-నడికూడ

మన్మశ్రీ మందకష్ణ మాదిగ పిలుపుమేరకు ఓరుగల్లు గడ్డమీద జులై 7న, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ 30వ వసంతాల సంబరాలను పురస్కరించుకొని మాదిగ మహాజన కవాతుకు సిద్ధం చేయడంలో భాగంగా నడికూడ మండల కన్వీనర్ సంగాల సుమన్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నడికూడ మండల ఇన్చార్జి ఏకు శంకర్ మాదిగ విచ్చేసి నడికూడ గ్రామంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా దుప్పటి శ్రీకాంత్‌మాదిగ, అధికార ప్రతినిధిగా కొమ్ము అఖిల్ మాదిగ, ఉపాధ్యక్షులుగా దుప్పటి కపాకర్, దుప్పటి భాస్కర్ మాదిగలు, ప్రధాన కార్యదర్శిగా దుప్పటి సుమన్ మాదిగ, కార్యదర్శిగా దుప్పటి రాజు మాదిగ, ప్రచార కార్యదర్శిగా దుప్పటి రమేష్ మాదిగ, కోశాధికారిగా నేరెళ్ల అరుణ్ కుమార్ మాదిగ, గౌరవ సలహాదారుగా దుప్పటి సుమన్ మాదిగ లను అలాగే కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దుప్పటి శ్రీకాంత్ మాదిగ మాట్లాడుతూ నాఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి


నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యుత్ షాక్‌తో పాడి ఆవు మృతి చెందిన ఘటన సోమ వారం వరంగల్ దేశాయిపేటలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం వివరాల్లోకి వెలితే.. వరంగల్ దేశాయిపే టకు చెందిన కాట్ల రాజు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. తనకున్న వ్యవసాయంతో పాటు పాడి పశువుల ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాన్ని నెట్టుకుంటు వస్తున్నాడు. ఈ క్రమంలోనే ఆది వారం పాడి పశువులతో వరంగల్ దేశాయిపేట లక్ష్మీ మేగా టౌన్ షిప్‌లో పాడి ఆవును మేపుతుండగా ప్రమాదావశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.60వేల విలువ గల పాడి ఆవు మృతి చెంద డంతో పేద వ్యవసాయ రైతుకు ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందజే యాలని తోటి రైతులు కోరుతున్నారు.

వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్‌సలీమా

నవతెలంగాణ-హసన్‌పర్తి



వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమాను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా ముస్లిం ఐపీఎస్ అధికారిగా రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో డీసీపీగా విధులు నిర్వహించారు.

వెస్ట్ జోన్ డీసీపీగా రాజమహేంద్రనాయక్

నవతెలంగాణ-హసన్‌పర్తి



వెస్ట్ జోన్ డీసీపీగా రాజమహేంద్రనాయక్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2010 గ్రూప్-1 డీఎస్పీ బ్యాచ్‌కు రాజమహేంద్రనాయక్ వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో సీసీఎస్ ఏసీపీగా, ములుగు, మహబూబాబాద్ డీఎస్పీగా పని చేసి అదనపు ఎస్పీ పదోన్న తిపై భూపాలపల్లి జిల్లాకు వెళ్లారు.

అక్కడి నుండి ఎస్పీ గా పదోన్నతి పొంది నిన్నటి వరకు కరీంనగర్ జిల్లా ఇంటెలిజెన్స్ ఎస్పీ పనిచేశారు.

కొనసాగుతున్న ఇంటింటా మిషన్ సర్వే



నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ల తీరుపై గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది చేపడుతున్న సర్వే ముమ్మరంగా కొన సాగుతోంది. ఈ మేరకు డివిజన్ కేంద్రంలో సోమ వారం గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సర్వేను ఈవో సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ నల్లాల కలెక్షన్ల సమగ్ర సర్వే ప్రక్రియ సాగుతుందని అన్నారు. ఇంటి నెంబర్ల ఆధారంగా, వార్డుల వారీగా ఇంటింటా తిరుగుతూ మిషన్ భగీరథ నల్లాలు ఉన్నాయా.. లేవా.. ఉంటే నీరు సక్రమంగా అందుతున్నాయా.. అనే వివరాలు యజమాని ఆధార్ కార్డు తదితర వివరాలను నమోదు చేస్తున్నామని అన్నారు. ఈ సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పులి నరసింహులు, దామెర రవి, స్వామి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో పాడి గేదె మృతి



నవతెలంగాణ-పాలకుర్తి

విద్యుత్తు ఘాతంతో పాడి గేదె మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలోని తొర్రూరులో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తొర్రూరు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పసులాది అంజమ్మ సోమనర్సయ్య దంపతులు కూలి పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ జీవన ఉపాధి కోసం సుమారు రూ.80వేల రూపాయల విలువైన పాడి గేదెను కొనుగోలు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. గ్రామ శివారులో గల యాపల బావిగడ్డ వద్ద విద్యుత్ తీగలు నేలబారున ఉండటంతో పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని బాధితులు బోరున విలపించారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాడి గేదే మృతి చెందిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తీసుకుని, బాధితుడికి న్యాయం చేసి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

జగన్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నిలుబండ గ్రామపంచాయతీకి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ గుగులోత్ జగన్ అకాల మతి పార్టీకి తీరనిలోటని మార్కెట్ కమిటీ చైర్మన్ వేరం రాము అన్నారు. జగన్ పార్టీలో చురుగ్గా పాల్గొంటూ మాజీ మంత్రి అడుగుజాడల్లో నడుస్తూ నీలబండతండాలో పార్టీని మరింత పటిష్టం చేయడంలో ఆయన కృషి గణనీయమని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆయన కుటుంబానికి ఎల్లవేళల వెన్నుదండగా ఉంటుందన్నారు.



రేషన్ కార్డుల కోసం ఎదురు చూపులు ?

కొన్నేండ్లుగా ఊరిస్తున్న ప్రభుత్వాలు

కార్డులు లేక పథకాలు కోల్పోతున్న పేదలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

నిత్యావసర సరుకులతోపాటు, ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలకు ప్రధాన అర్హతగా ఉన్న రేషన్ కార్డులు పేదల దరి చేరడం లేదు. కొన్నేండ్లుగా ప్రభుత్వాలు ఇదిగో అదిగో రేషన్ కార్డులు అంటూ ఊరిస్తున్నాయి. ఏండ్ల తరబడి రేషన్ కార్డుల కోసం ఎదురు చూపులు తప్పడం లేదు. దీంతో అనేక సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారు. 2018కు ఎన్నికలకు ముందు రేషన్‌కార్డులను ఇచ్చిన గత ప్రభుత్వం తరువాత ఆ ఊసే ఎత్తలేదు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడిచినా రేపుమాపు అంటూ ఊరించడమే తప్పా ఆచరణలో అమలు చేయడం లేదు. దీంతో రేషన్ కార్డులు ఎప్పుడు మంజూరవుతాయోనని పేదలు ఎదురుచూస్తున్నారు.

జయశంకర్-భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలో 15 గ్రామపంచాయతీల పరిధిలోని 22 రెవెన్యూ గ్రామాల్లో మొత్తం 19 రేషన్ దుకాణాలున్నాయి. వీటి పరిధిలో 8,906 రేషన్ కార్డులున్నాయి. ఈ రేషన్ కార్డుదారులకు గత ప్రభుత్వం కేవలం బియ్యం మాత్రమే ఇచ్చింది. ఈ ప్రభుత్వం బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు అందిస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. కాగా గడిచిన ఐదేండ్లలో పెండ్లి చేసుకున్న వారు కుటుంబాల నుంచి వేరుపడిన వారు, రేషన్ కార్డు లేనివారు దాదాపు మండలంలో ఇప్పటికే 800మంది దరఖాస్తు చేసుకున్నట్టు సమాచారం. వారందరికీ కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాల్సి ఉంది. వీటితోపాటు అనేక మంది పిల్లల పేర్లు చేర్చాలని దరఖాస్తులు చేసుకున్నారు. కానీ, వాటిని ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకోలేదు. దీంతో ఏండ్ల తరబడి పేదలకు ఎదురుచూపులు తప్పడం లేదు.

రేషన్ కార్డులు ఇవ్వాలి : రావుల మహేష్ (తాడిచెర్ల గ్రామస్తుడు)

కొన్నేళ్లుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నాం. ప్రభుత్వాలు మారుతున్న కొత్త రేషన్ కార్డులు మాత్రం ఇస్తలేరు. రేషన్ కార్డు లేక ప్రభుత్వం అందించే పథకాలకు దూరమవుతున్నాం.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అయిన రేషన్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాం.



కూరగాయల ధరలు పైపైకి..

సెంచరీ దాటిన పచ్చిమిర్చి ధర

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో కూరగాయల ధరలు వహుక్కాల నంటుతున్నాయి. భగ్గుమంటున్న ఎండలతో పాటే వాటి ధరలు కూడా మండిపోతున్నాయి.రైతు బజార్లో పక్షం రోజుల వ్యవదిలో ధరలు రెట్టింపు అయ్యాయి.రూ.50 నుంచి రూ.100 పెట్టనిదే ఎలాంటి కూరగాయలు రావడం లేదు.దీంతో సామాన్యులు కొనలేని,తినలేని పరిస్థితి నెలకొంది.ఇక ప్రయివేటు వ్యాపారుల గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.ఎండాకాలం పేరిట మరింత అదనపు ధరను పెంచి విక్రయిస్తున్నారు.పెరిగిన ధరలతో సామాన్యులు బెంబేలెత్తిస్తున్నాయి.ఎండల తీవ్రతతో దిగుబడి తగ్గి ధరలు పెరిగాయని మరో నెలరోజులపాటు ఇదే పరిస్థితి ఉండనుందని కూరగాయల విక్రయదారులు చెబుతున్నారు.

వంటింట్లో ఎలాంటి వంటకం చేయాలన్న టమాట, పచ్చిమిర్చి తప్పనిసరిగా ఉండాలి.రోజువారీ వాడకంలో కీలకమైన విటీలో మిర్చి ధర ఘాటెక్కింది.ఏకంగా సెంచరీ దాటింది.టమాట పక్షం రోజుల కిందట కిలోకు రూ.20 లభించింది.ప్రస్తుతం ధర రూ.90 కి చేరింది. దొండ,బీరా,కాకర,బెండ,అలసంద,గోరుచుకుడు ధరలు కూడా భారీగానే పెరిగాయి.వంకాయ తమాటతో పోటీ పడుతుంది.ప్రస్తుతం రూ.70కి చేరింది.ఇక క్యారెట్,బీట్ రూట్,బీన్స్, చిక్కుడు,ముల్కయా ధరలు వందకు చేరాయి.దీంతో సామాన్యులు కొనలేని పరిస్థితిలో ఉన్నారు.ఓవైపు భగభగ మండే ఎండలతో ఉపాధి లేక కూలీలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కూరగాయల ధరలు పెనుభారంగా మారాయి.వాటిని కొనుగోలు చేయడం అటు ఉంచితే ధరలు వింటేనే ఆందోళన చెందుతున్నారు.కిలోల్లో కొనుగోలు చేసిన వారు ఇప్పుడు పావుకిలో,అరకిలో,అర్ధపావుతో సరిపెట్టుకోవాల్సి వస్తోందని వాపోతున్నారు.

ఎండల ప్రభావమే కారణం..

కూరగాయల ధరలు పెరగడానికి ఎండల ప్రభావమే కారణమని మార్కెటింగ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.మండలానికి ఎక్కువగా మంథని,పెద్దపల్లి నుంచి దిగుమతి అవుతుంటాయని అక్కడ తగినంత స్టాక్ లభించని పరిస్థితి ఉండంటూన్నారు.ఎండల తీవ్రత కారణంగా పంటల దిగుబడి తగ్గి దాని ప్రభావం ధరలపై పడిందని అభిప్రాయపడుతున్నారు.

ధరలు నియంత్రించాలి : బాంయ్య (రైతు కూలి)

పెరిగున కూరగాయల ధరలు ఇబ్బందిగా మారాయి.ఎండలతోపాటు కూరగాయల ధరలు సైతం మండుతున్నాయి.గతంలో రూ.400 తీసుకపోతే సంచినిండా కూరగాయలు వచ్చేవి.ప్రస్తుతం మూడు నాలుగు రకాలు రాలేని పరిస్థితి ఉంది.అధికారులు స్పందించి కూరగాయల ధరలు కట్టడికి చర్యలు తీసుకోవాలి.

ఏం కొనలేని పరిస్థితి : సమ్మక్క కూలి

మార్కెట్ తోపాటు రైతు బజార్ లోను కూరగాయల ధరలు భారీగా పెరిగాయి. టమాట కిలో రూ.80 ఉండగా ఇతర రకాల కూరగాయలు వందకు చేరాయి.పెరిగిన ధరలతో కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది. కిలోల చొప్పున కొనుగోలు చేసేవారు పావుకిలో, అరకిలోతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి.

కూరగాయల ధరలు ఇలా...

టమాట., కిలో రూ.90, పచ్చి మిర్చి రూ.110, వంకాయ రూ.70, బీరకాయ రూ.70, గోరుచిక్కుడు రూ.70, అలసంద రూ.80, బెండకాయ రూ.60, క్యారెట్ రూ.100, క్యాబేజీ రూ.70, చిక్కుడు కాయ రూ.70, పువ్వు గోపి రూ.70, మునగకాయలు రూ.80, సిమ్లా మిర్చి రూ.80గా ఉంది.

స్నేహానికి, త్యాగనిరతికి నిదర్శనం బక్రీద్



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్నేహానికి, త్యాగనిరతికి బక్రీద్ పర్వదినం నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా సోమవారం స్థానిక ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న కలెక్టర్ రిజ్వాన బాషా షేక్, ముస్లిం సోదరులను కలిసి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ త్యాగనిరతి, సహనం స్ఫూర్తిగా తెలంగాణ సమాజంలో కలకాలం గంగా, జమున తెహజీబ్ సంస్కృతి కొనసాగాలని, ఆ అల్లా ఆశీస్సులతో ప్రజలందరూ సోదర భావంతో కలిసి మెలిసి, సుఖశాంతులతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు జాఫర్ షరీఫ్, జమాల్ షరీఫ్, మైనార్టీ పట్టణ అధ్యక్షుడు హజారుద్దీన్, హర్షద్, రెహమాన్, గౌస్, మజ్జు, ఇస్మాయిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

స్టేషన్ ఘనపూర్ : డివిజన్ కేంద్రంలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులతో ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ముస్లిం మత గురువు మహ్మద్ జమీరుల్లా మాట్లాడుతూ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగం ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచి పేదలకు దాన, ధర్మాలు చేయాలని, పేదరికం లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎండీ. ఖాజామోహినుద్దీన్, షరీఫ్, ఖలీం, దస్తగిరి, గుండె మల్లేష్, గౌస్‌పాషా, హఫీజ్, రహ్మతుల్లా, గుంషావళి, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో కోఆప్షన్ సభ్యులు మైబ్‌పాషా నివాసంలో జరిగిన విందులో మాజీ ఎమ్మెల్యే రాజయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం..

- మహిళలపై అఘాయిత్యాలు అమానుషం
- నేరస్తులెవరైన కఠినంగా శిక్షిస్తాం
- రంగారెడ్డి కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశాం
- తక్షణ సాయంగా రూ.75వేల అందజేత
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



నవతెలంగాణ-మరిపెడ

హైదరాబాద్ మియాపూర్ ఘటనలో బాలికను కొల్పొన బాధిత కుటుంబాన్ని ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్‌లతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం తరపున ఆదుకుంటామని, మహిళలపై జరుగుతున్న ఆకత్యాలు అమానుషమని వీటిపై సీఎం రేవంత్‌రెడ్డితో సమీక్ష జరిపి కట్టుదిట్టమైన చర్యలు చేపడాతామన్నారు. నిందితులను కఠినంగా శిక్షిస్తామని, ఇప్పటికే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు కేసు సంబంధించి విచారణ త్వరగా జరపాలని, తుది నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం భరోసాగా ఉంటుందని, పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేయాలని ఆదేశించినట్టు తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్రంలో మూడు చోట్ల జరిగిన ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. తక్షణ సాయంగా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ ముగ్గురం కలిసి రూ.50వేలు, మహిళా సంక్షేమ అధికారిణిలు మహబూబాబాద్ తరఫున రూ.25వేలు అందించామన్నారు. ఈ కేసుకు సంబంధించి మియాపూర్ పోలీసులు తండాకు వస్తున్నారని, త్వరలోనే అన్ని వివరాలు తెలుస్తాయన్నారు.

-గత ప్రభుత్వంలో బాధితులకు మొండిచేయి : డాక్టర్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

గత బీఆర్ఎస్ పాలనలో గిరిజన, దళిత వర్గాల్లో అఘాయిత్యాల పాలైన బాధితులు, వారి కుటుంబ సభ్యులను పట్టించుకోలేదని, గత పాలనలో బడుగు బలహీలను ఎలాంటి ఆర్థిక చేయూత అందించలేదని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్య డా. రాంచంద్రునాయక్ ఆరోపించారు. గతంలోనూ మరిపెడ మండలంలో ఓ మైనర్‌పై జరిగిన ఘటనలోనూ అప్పటి ములుగు ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి సీతక్క స్పందించినంతగా కూడా గత పాలకులు స్పందించలేదన్నారు. కార్యక్రమంలోకాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నూకల నరేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, మరిపెడ మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు పానుగోతు రాంలాల్, నాయకులు కోట వెంకట్ రెడ్డి, నూకల శ్రీరంగా రెడ్డి, గండి భద్రయ్య, గుగులోత్ విజయ్, అనీల్, ఒంటికొమ్ము దేవేందర్ రెడ్డి, సోమయ్య, కుడితి నర్సింహా రెడ్డి, నరేష్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ఆర్ వరలక్ష్మి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ ఎస్ నాగామణి, మరిపెడ క్లస్టర్ సీడీపీవో శిరీషా, ఎంపీడీవో గద్దె రేవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రియుడి ఇంట్లో వివాహిత ఆత్మహత్య

ప్రియురాలి మృతిని తట్టుకోలేక గొంతు కోసుకున్న ప్రేమికుడు

భర్త వేధింపులే ఆత్మహత్యకు కారణమన్న స్థానికులు



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కోటగడ్డలో విషాదం అలుముకుంది. భార్య భర్తల మధ్య తగాదాతో దూరం ఉంటున్న యువతి ఇదే గ్రామానికి చెందిన యువకుడితో ప్రేమలో పడింది. భర్త వేధింపులతో మనస్థాపం చెందిన ఆ యువతి ప్రేమించిన యువకుడి ఇంట్లోనే ఆత్మహత్య చేసుకోగా ప్రేమికురాలి మృతితో కలత చెందిన ప్రియుడు గొంతుకోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం మండలంలోని కోటగడ్డకు చెందిన కొట్టెం రవళి (23)కి ఇల్లందు మండలం సాయినిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. గత కొంతకాలంగా భర్తకు దూరమైన రవళి తల్లి దండ్రులతో కలిసి కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. బతుకు దెరువు కోసం తల్లిదండ్రులతో కలిసి భువనగిరిలోని ఓ కోళ్లఫారంలో పని చేస్తున్నారు. వీరు పనిచేస్తున్న కోళ్ల ఫారంలోనే కోటగడ్డకు చెందిన యువకుడు రవీందర్ ఆ యువతికి పరిచయం కావడంతో వీరి పరిచయం ప్రేమగా మారింది. వీరి ప్రేమ విషయం తెలుసుకున్న రవళి భర్త భువనగిరి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశారు. ఇరు కుటుంబ సభ్యులను పిలిచి కుల పెద్దల సమక్షంలో మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని తెలపడంతో యువతి భర్త కుల పెద్దమనుషులతో కలిసి పంచాయితీ పెట్టేందుకు సిద్ధపడ్డాడు. దీంతో ప్రేమికులైన రవళి, రవీందర్‌లు గత మూడు రోజుల క్రితమే స్వగ్రామం కోటగడ్డకు వచ్చారు. పంచాయతీలో తన భర్త తనపై ఏం అఘాయిత్యానికి పాల్పడతాడోనని మనస్తాపం చెందిన రవళి ఇదే గ్రామానికి చెందిన ప్రేమికుడైన రవీందర్ ఇంట్లో ఆత్మహత్య చేసుకోగా ప్రియురాలి మృతిని తట్టుకోలేక ప్రియుడు రవీందర్ కత్తితో గొంతుకోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న స్థానికులు, కుటుంబ సభ్యులు తీవ్ర రక్తస్రావంతో చావుబతుకుల మధ్య ఉన్న రవీందర్‌ను 108 అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ప్రస్తుతం రవీందర్ పరిస్థితి విషమంగా ఉందని ఎంజీఎం వైద్యులు తెలిపారు. ఈ సంఘటన పై స్థానిక ఎస్‌ఐ ఉపేందర్‌ను వివరణ కోరగా మహిళ ఆత్మహత్య సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

స్థానిక సమరం ఎప్పుడో ?



జులై 4తో ముగియనున్న మండల, జిల్లా పరిషత్ ప్రజాప్రతినిధుల పదవీ కాలం

ఇప్పటికే గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన

ఆశవాహులకు తప్పని ఎదురుచూపులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించకపోవడంతో ఆశవాహులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. గ్రామపంచాయతీ పాలక వర్గాల పదవీకాలం ఇప్పటికే ముగిసిపోగా, జులై 4తో మండల పరిషత్,జిల్లా పరిషత్ పదవీకాలం తిరిపోనుంది.షెడ్యూల్ ప్రకారం స్థానిక సంస్థలకు ఎన్నికల తంతును ప్రభుత్వం ఇప్పటికే పూర్తి చేయాల్సి ఉన్న రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, అంతలోనే పార్లమెంట్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ వెలువడడం ఈప్రక్రియ పూర్తి కావడానికి చాలా సమయం పట్టింది.పంచాయతీలకు గడిసిన జనవరిలోనే ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది.అలాగే మండల పరిషత్,జిల్లా పరిషత్ లకు కూడా ఇప్పటికే ఎన్నికలు నిర్వహించి ఎంపిపి,జిల్లా పరిషత్ చైర్మన్ పదవీకాలం ముగిసిపోగానే వారి స్థానంలో కొత్త ప్రజాప్రతినిధులకు బాధ్యతలను అప్పగించాల్సి ఉంది.కుల గణన నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం ఆ కార్యక్రమం ముగిసిన తరువాత రిజర్వేషన్లలో మార్పులు చేయాలని యోచిస్తోంది.ఈ లెక్కన స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణ ఇప్పట్లో సాగె అవకాశం కనిపించడం లేదు. మండలంలో 15 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. 2019 స్థానిక సంస్థలు లెక్కల ప్రకారం మండలంలో ఏడు ఎంపిటిసిలు,ఒక జెడ్పిటిసి స్థానాలు ఉన్నాయి. వీరి పదవీకాలం జులై 4తో పదవీకాలం ముగిసిపోనుంది. ఎంపిటిసి, జెడ్పిటిసి పదవీకాలం ముగింపులోపు ఎన్నికలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.ఈ లోపు ఎన్నికలు నిర్వహించకపోతే మండల, జిల్లా పరిషత్ లకు కూడా ప్రత్యేక అధికారులను నియమించే అవకాశం కనిపిస్తుంది.

ఎన్నికలు నిర్వహించాలి : చర్లపల్లి వెంకటేశ్వర్లు...యునైటెడ్ ఫోరమ్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడు

స్థానిక సంస్థలకు షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలి.ప్రత్యేక అధికారుల పాలనతో ఇబ్బందులు కలిగే అవకాశం ఉంది. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు టైం ప్రకారం ఎన్నికలు నిర్వహించినట్లుగా స్థానిక సంస్థలకు సమయానుగుణంగానే ఎన్నికల తంతు పూర్తి చేయాలి..

నిర్లక్ష్యం తగదు : అక్కల బాపు యాదవ్ (యువైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు)

చట్టసభలకు ఒకలాగా, స్థానిక సంస్థలకు మరోలా ఎన్నికల తంతను నిర్వహించడం సరికాదు.స్థానిక సంస్థల ఎన్నికలు అంటేనే నిర్లక్ష్యంగా కనిపిస్తోంది.ప్రభుత్వం, ఎన్నికల సంఘం సమన్వయం చేసుకొని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలి.

'ఇన్‌చార్జి'లతో రైతుల ఇక్కట్లు !

పర్మినెంట్ మండల వ్యవసాయ అధికారి లేక రెండేండ్లు

నవతెలంగాణ-చిట్యాల

మండల వ్యవసాయ అధికారి లేక సుమారుగా రెండు సంవత్సరాలు అవుతుంది చిట్యాల మండలానికి మండల వ్యవసాయ పర్మినెంట్ అధికారిని నియమించడంలో పాలకులు విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. రెండు మండలాలకు ఒకే అధికారి కావడంతో అధికారుల అందుబాటులో లేకపోవడంతో రైతులకు వచ్చే సమస్యల పట్ల సంబంధిత అధికారుల వద్ద సరైన సమాధానం లేకపోవడంతో రైతులు వ్యవసాయ అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పనిచేసిన పర్మనెంట్ ఏవో రఘుపతి అనారోగ్య కారణాల రీత్యా విధులకు రావడం లేదు. గత రెండు సంవత్సరాల నుండి చిట్యాల, టేకుమట్ల, మండలాలకు కలిపి ఇన్చార్జి ఏవో ఒక్కరే ఉండడంతో దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంచార్జ్ ఏవో అందుబాటులో లేకపోవడం తో రైతులకు ఖరీఫ్ సీజన్లో తలెత్తే సమస్యలు వ్యవసాయానికి సంబంధించిన సూచనలు ఇవ్వడంలో వ్యవసాయ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా వ్యవసాయ అధికారులు ఎమ్మెల్యే స్పందించి చిట్యాల మండలానికి పర్మినెంట్ వ్యవసాయ అధికారిని నియమించాలని రైతులు వేడుకుంటున్నారు.

పర్మినెంట్ ఏవోను నియమించాలి : శ్రీనివాస్‌రెడ్డి (రైతు, ఎలేటి రామయ్యపల్లె)

చిట్యాల మండలం వ్యవసాయ ఆధారిత ప్రాంతం. రైతులకు అనేక రకాల సమస్యలు వస్తాయి. తప్పనిసరిగా పర్మినెంట్ ఏవో ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. ఖరీఫ్ సీజన్‌లో పంట పొలాలకు పచ్చి రొట్ట ఎరువు జీలుగా, పెసర, అధిక దిగుబడులు వచ్చే పంటల సాగుపై మెలుకువలు, సూచనల కోసం వ్యవసాయ అధికారి తప్పనిసరి. పత్తి, మిరప పంటలకు సంబంధించిన సూచనల కోసం ఏటా భూసార పరీక్షలు చేపట్టకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మండల వ్యాప్తంగా సుమారు పదివేల మంది రైతులు ఉంటారని తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కరించడం కోసం రైతులకు ఖరీఫ్ సీజన్లో పంటలు అధిక దిగుబడును రాబించేందుకు అధికారుల సూచన సూచనలు తప్పనిసరి అన్నారు. మండలానికి నూతన వ్యవసాయ అధికారిని వెంటనే నియమించాలని రైతుల పక్షాన కోరారు.

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని బీరసాగర్ గ్రామానికి చెందిన జైన మధునయ్య ఆదివారం రాత్రి ఉట్లపల్లికి వెళ్లి వస్తున్న క్రమంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి మృతదేహాన్ని పరిశీ లించారు. అనంతరం కుటుంబ కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ జైన మధునయ్య మృతికి మంత్రి శ్రీధర్ బాబు పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు నుంచి జరుగుతున్న ఇసుక మాఫీయాను అరికడుతామని హామీ ఇచ్చిన శ్రీధర్‌బాబు అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మృతుడి కుటుంబానికి రూ.20లక్షల రూపాయలను ప్రభుత్వం, టీజీఎండీసి తరుపున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న పీవో పై మీద చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ చాగర్ల రవీందర్, కక్కు శ్రీనివాస్, ఐలయ్య యాదవ్, మనోజ్,జనగాం పోశం,రాకేష్, జోగేష్, సుమన్ బీజేపీ నాయకులు ఉన్నారు.



గల్లంతైన మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మహాదేవపూర్

కాళేశ్వరం గోదావరి నదిలో ఆదివారం గల్లంతైన వరంగల్‌కు చెందిన గరికపాటి అఖిల్(19) మృతదేహం లభ్యమైనట్టు ఎస్సై భవానీసేన్ తెలిపారు. అఖిల్ కుటుంబ సభ్యులతో కలిసి కాళేశ్వరం దర్శనానికి వచ్చి స్నానం చేస్తున్న సందర్భంగా త్రివేణి సంగమం వద్ద నీటిలో మునిగి గల్లంతయ్యాడు. పోలీసులు గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా సోమవారం అఖిల్ మృతదేహం లభ్యమైనట్టు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మహదేవ్‌పూర్ ఆస్పత్రికి తరలించినట్టు తెలిపారు.

నేడు డయల్ యువర్ 2డిపో డీఎం

నవతెలంగాణ-ములుగు

టిజిఎస్ ఆర్టిసి వరంగల్ 2 డిపో మేనేజర్ మంగళవారం (నేడు) డయల్ యువర్ మేనేజర్ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు 2 డిపో మేనేజర్ జి సురేష్ సోమవారం తెలిపారు. హనుమకొండ నుండి ములుగు, పస్రా, ఎటునాగారం, మంగపేట రూట్స్ లో తిరిగే బస్సులకు సంబంధించి ఆత్మకూర్, ములుగు, గోవిందరావుపేట, తాడ్వాయి, ఎటునాగారం మంగపేట మండల ప్రయాణికులు, ప్రజలు వారి యొక్క సలహాలను సూచనలను, విజ్ఞప్తులను 9959226048 సెల్ నెంబర్ కు ఫోన్ ద్వారా తెలుపగలరని ఆయన సూచించారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఒకరికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ కేటీపీపి ప్రధాన రహదారిపై సోమవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో కేటీపీపీలో ఆర్టిజన్‌గా విధులు నిర్వహిస్తున్న కొండెంగ శ్రీనుకు తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమం ఉంది. అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.



నిందితుడిని ఉరి తీయాలి

నవతెలంగాణ-ములుగు

ఆరేళ్ల బాలికను హత్యాచారం చేసి హత్య చేసిన దుర్మార్గున్ని(మగాన్ని) తక్షణమే ఉరి తీయాలనీ జిల్లా కేంద్రంలో క్రొవతులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలో చిన్నారి బేబీ సహస్ర ఆత్మ శాంతించాలని బంజారా ములుగు జిల్లా నాయకుల సమక్షంలో సోమవారం ములుగు బస్టాండ్ దగ్గర అంబేద్కర్ స్టాచ్ వద్ద చిన్నారికి నివాళులర్పించి శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ ఏరియా హాస్పిటల్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాదాపుగా 60మంది బంజారా నాయకులు తదితరులు అభిమానులు పాల్గొన్నారు.

మల్యాల భూదాన్‌భూములు దళితులకు అప్పగించాలి : ఎమ్మార్పీఎస్



నవతెలంగాణ-మహబూబాబాద్

మండలంలోని మల్యాల గ్రామరెవెన్యూ పరిధిలో ధామ్యతండా గ్రామ పంచాయతీ శివారులోని సర్వే నెం. 392, 394, 395, 396,398 భూములను తిరిగి దళితులకు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుంపల్లి అనిల్‌కుమార్, జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్యలు డిమాండ్ చేశారు. సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సందర్శించి వారు మాట్లాడారు. 1959-60 సంవత్సరంలో అప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం భూదాన్ ఉద్యమం ద్వారా మల్యాల గ్రామంలోని పేదలైన దళితులకు 60 ఎకరాల భూమిని పంపిణీ చేశారన్నారు. ఈ భూమి దళితులు సాగు చేసుకుంటున్న సందర్భంగా స్థానికంగా గ్రామంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు దళితులను భూమి మీదకు రాకుండా ఆక్రమించారన్నారు. 1960 నుండి 2020 వరకు లబ్ధిదారుల పేరు మీద అడంగల్ పహానికి ఉన్నవి అన్నారు. ఈ భూ సమస్య మీద దళితులు 1999లో ఎమ్మెల్యేగా ఉన్న శ్రీరాం భద్రయ్యకి విన్నవించుకోగా సమస్య పరిష్కరిస్తానని 30 ఎకరాల భూమిని ఆక్రమించి తోట వేసుకుని ఇదేం న్యాయమని ప్రశ్నించిన దళితులను చంపుతామని బెదిరించారన్నారు. 2020లో తెలంగాణ నూ తన పట్టా పాసుపుస్తకాలు జారీచేసే క్రమంలో దళితుల పేరు మీ ద ఉన్నటువంటి భూదాన్ భూముల రికార్డులను మహబూబాబా ద్ తహశీల్దార్ తారుమారు చేసి ఇతర కులస్తుల మీద పట్టాలు చే శారన్నారు. ఈ భూదాన్ భూములు రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులు ఆక్రమించి ప్లాట్స్ అమ్ముతున్నారన్నారు. భూమిని ఆక్రమించిన, అక్రమ పట్టాలు చేయడంలో సహకరించిన అధికారులపై విచారణ జరిపి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శాగంటి రమేష్, ఇరుగు రవి, కందిపాటి భిక్షపతి, గుగ్గిల్ల నవీన్, విష్ణుమాదిగ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశ రక్షణలో ఆర్మీ జవాన్ల పాత్ర కీలకం

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్



దేశాన్ని కంటికి రెప్పలా కాపాడటంలో రక్షణలో ఆర్మీ జవాన్లపాత్ర కీలకమని ఎంపిటిసి ముద్దం విక్రమ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్యలుఅన్నారు. మండలంలోని అమ్మాపురంకు చెందిన బేడ బుడగ కులస్తుడైన కిన్నెర (ఇస్లాంపూర్) యాకయ్య కుమారుడు కిన్నెర నరేందర్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన సందర్భంగా సోమవారం అమ్మాపురంలో బిబిజె సంక్షేమ సంఘం, బిబిజె హిందూ సేవాసమితి సంయుక్త కమిటీ ఆధ్వర్యంలో పూలమాలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య లు మాట్లాడుతూ నిరుపేద బేడబుడగ జంగాల కుటుంబంలో పుట్టి దేశం కోసం సేవ చేసేందుకు ఆర్మీ ఉద్యోగం సాధించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కిన్నెర యాదగిరి, శాట్ అధ్యక్షుడు తీగల కృష్ణారెడ్డి, ముద్దం వీరారెడ్డి, కిన్నెర తులసిరామ్, కడెం వెంకటేశ్వర్లు, కళ్యాణి సైదులు, గంధం శ్రీరాములు, సిరిపాటి రాందాస్, కడెం రమేష్, చార్ల శంకరి, సభ్యులు కిన్నెర శివాజీ, సిరిపాటి వెంకటేష్, సిరిపాటి విశాల్, కళ్యాణి శ్రీనివాస్, కిన్నెర రాజ్ కుమార్, సిరిపాటి రాఘవేంద్ర, పస్తం శ్రీనివాస్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యుత్ ప్రజావాణి సమస్యల పరిష్కారమే లక్ష్యం

- **నెల్లికుదురు ఏడీఈ పాపిరెడ్డి**

నవతెలంగాణ-నెల్లికుదురు



విద్యుత్ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుదామని విద్యుత్తు ఏడీఈ పాపిరెడ్డి ఏఈ సింధు, భార్గవి అన్నారు మండల కేంద్రంలోని ప్రజావాణి కార్యక్రమాన్ని సబ్‌ఇంజనీర్ హరీష్‌తో కలిసి సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ పై అధికారుల ఆదేశాల మేరకు మండలంలోని నెల్లికుదురు ఏడిఈ కార్యాలయంలో మునిగల వీడు, దంతాలపల్లి, సబ్‌స్టేషన్‌లో ప్రతీ సోమవారం విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం విద్యుత్ ప్రజావాణి అనే కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో నెల్లికుదురు 6, మునగలవేడు సబ్‌స్టేషన్‌లో 4 దరఖాస్తులు వచ్చాయన్నారు. వెంటనే అధికారుల స్పందించి విరిగిపోయిన స్తంభాన్ని తొలగించి నూతనంగా కొత్తస్తంభాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు త్వరలోనే ట్రాన్స్‌ఫార్మర్ కూడా మారుస్తామని వివరించారు. విద్యుత్ ప్రజావాణి కార్యక్రమాన్ని కంజుమర్లు సద్వినియోగం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు, వినియోగదారులు పాల్గొన్నారు.

వికలాంగుల పెన్షన్‌లు వెంటనే పెంచాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



వికలాంగులకు ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చి న హామీల మేరకు పెన్షన్ రూ. 6వేలకుపెంచాలని విహెచ్‌పీఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్‌చైర్మన్ అందే రాంబాబు, రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఉమ్మడి జిల్లా ఇంచార్జీ పోలెపాక శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరునెలలు గడుస్తున్నా వికలాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4వేలకు పెంచలేదన్నారు. 2016 వికలాంగులచట్టం అమలుచేసి స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌లుగా, వార్డు మెంబర్లుగా రిజర్వేషన్లు ప్రకటించాలని, ఉచిత బస్సు ప్రయాణాలను వికలాంగులకు ప్రకటించాలని ఉద్యోగాలలో 56శాతం ఉన్న రోస్టర్ పాయింట్‌ను ఆర్థోపెడిక్ వాళ్లకు 10 శాతానికి తగ్గించి వారికి న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు కొనగొండ వెంకన్న, రాంపల్లి వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్, కేతమ్మ ,మీరా, సాహెబ్, సామల వీరభద్రం, సీమోన్ కొమురయ్య, బిర్రు యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగ్స్, వాటర్ బాటిల్స్ వితరణ

నవతెలంగాణ-బయ్యారం



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వాటర్‌బాటిల్స్, బ్యాక్‌ను ఉచితంగా అందజేశారు. మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ పంచాయతీలోని చింతోనిగుంపుకు చెందిన వంగ సోమనరసయ్య మల్లమ్మ దంపతుల కుమారులు వంగ మహేష్, నవనీత హనుమదక్షిత్, వంగ శివకుమార్ భార్గవి చింతోనిగుంపు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగ్స్, వాటర్ బాటిల్స్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు పోలేబోయిన వెంకటేశ్వర్లు, దూదిమెట్ల మోహన్‌రావు, గడ్డికొప్పుల అంజిరెడ్డి, తోట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వాసవిక్లబ్ సేవలకు ప్రపంచస్థాయి గుర్తింపు

నవతెలంగాణ-తొర్రూరు

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు చేస్తున్న సేవలు ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుంది అని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టి ఫుల్ ట్రెజరర్ శ్రీనాథ్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ డివిజన్ కేంద్రంలో డాన్‌టుడస్క్. సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు నిర్వహించిన సేవా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మొదట వాసవిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 20 కుర్చీలను ఆలయానికి వితరణ చేపట్టారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో గాంధీ విగ్రహ ఆవిష్కరణ, వీధి వ్యాపారులకు పదిమందికి గొడుగుల వితరణ, చిరు వ్యాపారులకు ఐదుగురికీ తోపుడు బండ్లు , పోలీసులకు టవల్స్, మాస్కులు పంపిణీ చేశారు. ఆర్యవైశ్యులు సేవే పరమావధిగా సేవ చేయడం అభినందన ఏమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడవెల్లి నారాయణ, గౌరీశంకర్, అధ్యక్షులు అనిల్‌కుమార్, కార్యదర్శి చౌడవరపు రాము, కోశాధికారి వల్లపు మధు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని పూర్తిచేయాలి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని జీవన్ నగర్ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని త్వరగా పూర్తిచేయాలని దళిత సంఘం నాయకులు మారపల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపట్టి మధ్యలోనే నిలిపివేశారని, ప్రభుత్వాలు మారిన ఇంకా అసంపూర్తిగానే ఉందని అన్నారు. ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేసి అసంపూర్తిగా నిలిచిన ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేయించి కాలనీవాసులకు అందుబాటులోకి తేవాలని కోరారు.

మృతుల కుటుంబాలకు మంత్రి సీతక్క పరామర్శ



నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో గత శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కొంగరగిద్ద గ్రామానికి చెందిన కానిస్టేబుల్ ధనసరి పాపారావు, మచ్చర్ల గ్రామానికి చెందిన సిఆర్టి టీచర్ చుంచ దేవేందర్ కుటుంబాలను మంత్రి సీతక్క సోమవారం సాయంత్రం పరామర్శించారు మొదట పాపారావు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని హామీ ఇచ్చారు తదుపరి దేవేందర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి కుటుంబ నేపథ్యం గురించి తెలుసుకున్నారు దేవేందర్ భార్య భారతి గతంలో కస్తూర్బా గాంధీలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించారని కుటుంబ సభ్యులు ఆదివాసి ఉపాధ్యాయ సంఘం నాయకులు తెలిపారు దీంతో మంత్రి సీతక్క వెంటనే స్పందించి తప్పనిసరిగా వారి కుటుంబానికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు వారి కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు.



డాక్టర్ సీతక్క కు ఆదివాసి ఉద్యోగులు వినతి

గూడూరు మండల కేంద్రానికి విచ్చేసిన మంత్రి ధనసరి సీతక్కకు ఆదివాసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. గూడూరు రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ కాన్స్టేబుల్ ధనసరి పాపారావు భార్యకు ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ త్వరగా అందించాలని, అలాగే మచ్చర్ల గ్రామానికి చెందిన సుంచ దేవేందర్ భార్యకు సిఆర్టి ఉద్యోగం ఇప్పించాలని, గిరిజన సంక్షేమశాఖలో త్వరగా పదోన్నతులు, బదిలీలు చేయించాలని, గూడూరు కొమరంభీంకాలనీలో రోడ్లు, కరెంటు సౌకర్యం కల్పించాలని వినతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు ఐలబోయిన వీరయ్య, ముయబోయిన వెంకన్న, బత్తుల శ్రీనివాస్, పెనక ప్రభాకర్ , కొట్టం వీరస్వామి, చింత బాలయ్య , చాపల లక్ష్మీనరసు , కొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు







నవతెలంగాణ-తొర్రూరు

బక్రీద్ ఈద్-ఉల్ అధాపండుగను త్యాగానికి గుర్తుగా ఎప్పుడు ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకుంటారని మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ఎండి.జలీల్, మండల కో-ఆప్షన్ సభ్యులు షేక్ అంకుష అన్నారు. సో మవారం బక్రీద్ పండుగ సందర్భంగా తొర్రూరు పట్టణంలోప్రజలు పెద్ద ఎత్తునఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మ జీద్ సదర్ కమిటీ సభ్యులు, మతపెద్దలు ఎండి.హలీమ్, ఎండి.మౌలానాపాషా, ఎండి.యూసుఫ్, ఎండి.గౌస్, ఎండి.అస్రాఫ్‌అలీ, షబ్బీర్ అలీ, దస్తగిరి, యాకుబ్, వహీద్, యాకూబ్ అలీ, మౌలానా, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : బక్రీద్ పర్వ దినాన్ని పురస్కరించుకొని స్థానిక ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు సోమవారం ఘనంగా భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని శుభకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీదు వేడుకలు ప్రజల మధ్య శాంతి సామరస్యాన్ని,సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ముస్లిం సోదరులు తెలిపారు.త్యాగానికి గుర్తుగా నిర్వహించుకునే ఈ పండుగ సమాజం లోని వివిధ వర్గాల మధ్య జాలి, దయ, కరుణా అనే స్ఫూర్తిని నింపుతాయని ఆశాభవం వ్యక్తం చేశారు.ఈ వేడుకలలో ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు ఉన్నారు.


బయ్యారం : మండల కేంద్రంలో బక్రీద్ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సోమవారం మండలంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు వందల సంఖ్యలో హాజరై బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

మరిపెడ : ముస్లింల ప్రముఖ పండుగల్లో రెండవ అతిపెద్ద పండుగ బక్రీద్‌ను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లింలు ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేశారు. అలాయ్, బలాయి తీసుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింల పెద్దలు మౌలానా మాట్లాడుతూ పవిత్ర త్యాగానికి ప్రతిరూపమైన దైవ ప్రవక్త హజరత్ ఇబ్రహీం అల్లాహ్ ప్రసన్నం కోసం చేసిన మహోన్నత త్యాగాన్ని బక్రీద్ సందర్భంగా ముస్లింలు జరుపుకుంటారన్నారు. ఇస్లాం మతంలో రంజాన్ తర్వాత అంత ప్రాముఖ్యత ఉన్న పండుగ బక్రీద్ అని త్యాగాల పండుగ అని అంటారన్నారు.

ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

- **సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్**

నవతెలంగాణ-గార్ల



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో భాగమైన ఉచిత కరెంటు,గ్యాస్ సబ్సిడీలను అర్హులైన ప్రతిఒక్కరికీ అందించాలని సీపీ ఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ సోమ వారం డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో కొన్ని గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీకి దరఖాస్తులు తీసుకున్నప్పటికీ సంబంధి త అధికారులు ఆన్‌లైన్ నిర్లక్ష్యం చేయడం వలన చాలా మందికి యథావిధిగా విద్యుత్ బిల్లులు వస్తుండటంతో లబ్ధి దారులు లబోదిబోమంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గ్యాస్ సబ్సిడీ లో సంబంధిత డిలర్ల బాధ్యత రహితం వలన గ్యాస్‌కు సంబంధించిన పూర్తివివరాలు ఇవ్వకపోవడం వలన గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తులు పెట్టినప్పటికీ వందలాది మంది లబ్ధిదారులకు సబ్సిడీ ఎమౌంట్ పడకపోవడంవలన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు. గతంలో గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తులు చేసుకున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వలన లబ్ధిదారులు గ్యాస్ సబ్సిడీ కి,ఉచిత విద్యుత్ కు దూరం అవు తున్నారని తక్షణమే జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు స్పందించి అయా కార్యాలయాలలో ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేసి ఆన్ లైన్ ప్రక్రియ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయలు మాఫి చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి,నూతనంగా రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రైతులు, ప్రజలను సమీకరించి దశల వారీగా అందోళన లు చేపడతామని హెచ్చరించారు.

గోపాల మిత్ర అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేష్‌గౌడ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఉమ్మడి వరంగల్ జిల్లా గోపాల మిత్ర అసోసియేషన్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గూడ రాజేష్‌గౌడ్‌ను నియమిస్తూ ఉమ్మడి జిల్లా అసోసియేషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన ప్రతి గోపాలమిత్ర ప్రతినిధులకు, నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి సీతక్కకు అంగన్‌వాడీల వినతి



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్రంలో ఐసీడీఎస్ కేంద్రాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు నష్టం కలిగించే జీవో 1334, జీవో 10లను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, స్త్రీశిశు, సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన అంగన్ వాడీలకు, హెల్పర్లకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, 60ఏళ్లు నిండిన అనంతరం వీఆర్ఎస్ తీసుకునే సౌకర్యం కల్పిస్తూ కొత్త ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. అంగన్‌వాడీ ఉద్యోగులకు ప్రతీనెల 5లోపు జీతం చెల్లించే విధంగా చూడాలని సమ్మెకాలం 24రోజుల వేతనాన్ని వెంటనే చెల్లించాలని, ఇంటి అద్దెలు గ్యాస్ బిల్లులు, కూరగాయలు, గ్యాప్ రాకుండా ఏనెలకు ఆ నెల చెల్లించాలన్నారు. సమస్యలు పరిశీలించి పరిష్కరించేలా చూస్తామని మంత్రి స్పందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ దుండి వీరన్న, అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్స్ యూనియన్ పి. తిరుపతమ్మ బీ.స్నేహబిందు, కే.జ్యోతి, లీలాబాయి, కళమ్మ పుష్ప, శారదా, ఉమ పాల్గొన్నారు.

గండి బాబు కుటుంబానికి మంత్రి పరామర్శ



ఇటీవల అనారోగ్య కారణాలతో మృతిచెందిన మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నాయకుడు గండి బాబు కుటుంబసభ్యులను మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్ సోమవారం యల్లంపేటలో పరామర్శించారు. ఈ సందర్భంగా గండి బాబు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భార్య సుగుణమ్మ, కుమారులను అడిగి మతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధిగా ఆయన చేసిన సేవలను నాయకులు గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, గండి వీరభద్రం, కొండం దశరథ గండి బాబు కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

నవతెలంగాణ-పెద్దవంగర



బైక్ అదుపుతప్పి.. చెట్టును ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నాగారం మండలం పస్తాల గ్రామానికి చెందిన బొజ్జ సరిత-శ్రీనివాస్ దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం. పెద్ద కుమారుడు అరుణ్ కుమార్ (20) తొర్రూరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఐటీఐ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. పదేళ్ల కిందట అరుణ్ కుమార్ తండ్రి శ్రీనివాస్ ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, తల్లి సరిత ఇద్దరి కుమారులను తీసుకొని జనగామ జిల్లా కొడకండ్ల మండలం నర్సింగాపురంలో తల్లి ఇంటి వద్దనే నివాసం ఉంటుంది. గత ఐదేళ్ల కిత్రం చిన్నకుమారుడు కూడా అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మనస్తాపం చెందిన సరిత అక్కడి నుంచి హైదరాబాద్‌కు వలస వెళ్లి, రోజువారీ పనులు చేసుకుంటూ, జీవనం సాగిస్తుంది. కాగా తన తల్లి ఇంటి వద్ద ఉంటూ చదువుకుంటున్న అరుణ్, రెండు రోజులు సెలవులు కావడంతో ఆదివారం రాత్రి చిట్యాలలోని తన స్నేహితులను కలిసి తిరిగి వెళుతున్నాడు. ఈ క్రమంలో గ్రామ శివారు మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి తుమ్మ చెట్టును బలంగా ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలతో అరుణ కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. సోమవారం తెల్లవారుజామున అటుగా వెళ్తున్న రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు మృతుడి తల్లికి సమాచారం అందించారు. తల్లి సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని పోలీసులు మతుడి కుటుంబానికి అప్పగించారు.

ఏఐకేఎంఎస్ జిల్లా కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బయ్యారం



జూన్ 26న జిల్లా కేంద్రంలో జరిగే అఖిల భారత రైతుకులి సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రామగిరి బిక్షం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో గోడపత్రికలు ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం, బిరెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, జరిపోతుల బుచ్చయ్య, నేతకాని రాకేష్, కొదుమూరి నాగేశ్వరరావు, రెడ్డిమల్ల విశ్వనాథం, నిడికొండ మహేష్, ఊకే శేషు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మండలం తాళ్ల ఉకల్ గ్రామానికి చెందిన తప్పెట్ల మల్లయ్య ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా సోమవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ బృందం పరామర్శించి 50 కిలోల బియ్యం అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దుప్పెల్లి అనిల్ మాదిగ, జిల్లా అధ్యక్షులు శాగంటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగు రవి, జిల్లా నా యకులు గుగ్గిళ్ళ నవీన్, ఇరుగు పార్థు, కందిపాటి భిక్షపతి, వంగూరి వెంకటే శ్వర్లు, ఇరుగు వీరన్న, లయర్ మహేష్, ఇరుగు గణేష్, తప్పెట్ల మురళీ , రామన్న, కృష్ణ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెల్లా యాకయ్య పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లో జరిగిన సమావేశంలో యాకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజుల కొత్తపల్లి కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా తుళ్ళ వెంకన్నను నియమిస్తూ మాజీ జెడ్పీటీసీ హెచ్.వెంక టేశ్వర్లు నియామకపత్రాన్ని అందించారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి పార్టీలో చురుకైన వ్యక్తిగా కొనసాగినందుకు అతని సేవలను గుర్తించి గ్రామశాఖ అధ్యక్షునిగా నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి, దండంపల్లి సైదులు, హెచ్.రవి, వెంకటేశ్వర్లు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బాలికను హత్య చేసిన వారిని శిక్షించాలి

నవతెలంగాణ-మరిపెడ



గిరిజన మైనర్ బాలికను కిడ్నాప్ చేసి హత్య చేసిన దుండగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని తెలంగాణ గిరిజన సంఘం డోర్నకల్ నియోజకవర్గ నాయకులు మాలోత్ కిషన్ డిమాండ్ చేశారు. మండలంలోని ఉమ్మడిఎల్లంపేట గ్రామపరిధిలో లక్ష్మీతండాలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతురాలి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్ష ణమే ప్రభుత్వం మైనర్‌బాలిక కుటుంబానికి ఆర్థికంగా ఆదుకొని దుండగులను తక్షణమే పట్టుకొని చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడ తామని దానికి పూర్తిగా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. అధికార పార్టీకి చెందిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు వచ్చి పరామర్శించి వెళుతున్నారు కానీ బాధిత కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కిషన్‌నాయక్, అనితభాయ్, అనిల్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

భార్యా, భర్తల గొడవలో బామ్మరిది మృతి

నవతెలంగాణ-మరిపెడ



బావమరిదిని బావ కర్రతో కొట్టి చంపిన ఘటన మరిపెడ మండలంలోని దంటకుంటతండా గ్రామపంచాయతీ పరిధిలో దుబ్బతండాలో ఆదివారం రాత్రి జరిగింది. సీఐ హతిరాంనాయక్ తెలిపిన వివరాల ప్రకారం దుబ్బతండాకు చెందిన భూక్య మంత్రి, భూక్య లక్ష్మి దంపతులు వ్య వసాయం, కిరాణంషాపు నిర్వహిస్తు జీవనం సాగిస్తున్నారు. కాగా ఆదివారం రాత్రిభర్త మంత్రి మద్యం మత్తులో భార్యను కొట్టగా లక్ష్మి తన అన్నదమ్ములకు సమాచా రం అందించటంతో బావను మందలించటానికి లక్ష్మి సోదరుడు గుగులోత్ మురళి, లక్ష్మి పెదనాన్న కొడుకు గుగులోత్ పాండు (35) దుబ్బతండాకు వచ్చారు. ఈ క్రమంలో భూక్య మంత్రి వరసకు బావమరిది అయిన పాండుపై కర్రతో బలంగా కొట్టాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన పాండును వెంటనే చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. పాండు భార్య మంగ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

నవతెలంగాణ 5
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం | జూన్ 18, 2024 | www.navatelangana.com

నిరుపేద విద్యార్థికి కాంగ్రెస్ ఆర్థికసాయం



నవతెలంగాణ -తాడ్వాయి

మండల పరిధి మారుమూల ప్రాంతం ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధి కొత్తూరు(జంపంగవాయి) గ్రామానికి చెందిన నిరు పేద విద్యార్థి అనుముల శ్రీకాంత్ అత్యున్నతమైన ఎన్ఐటి సూరత్కల్ కర్ణాటకలో సీటు సాధించాడు. కష్టపడి చదివి సీటు సాధించినా ఉన్నత చదువుకు ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. సోమవారం విషయం తెలుసుకున్న తాడ్వాయి పీఏసీఎస్ చైర్మెన్ పులి సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఊరట్టం గ్రామ కమిటీ అధ్యక్షులు కోటే నరసింహులు అధ్యక్షతన నాయకులు బత్తిని రాజ్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీరీల వెంకన్న కలిసి శ్రీకాంత్‌కు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అనంతరం పై చదువుల నిమిత్తం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీకాంత్‌ను విద్యార్థులందరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. శ్రీకాంత్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడారం మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు అట్టం సమ్మయ్య, జంగా వెంకట్రామిరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు కడారి శేఖర్, నడిగోటీ సురేందర్, సోషల్ మీడియా మండల ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్, తోట రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'వైద్య కళాశాల'పై నీలి నీడలు !



జయశంకర్-భూపాలపల్లి జిల్లాకేంద్రంలో మెడికల్ కళాశాల తరగతుల ప్రారంభం వరకు వేగంగా సాగిన నిర్మాణ పనులు ప్రస్తుతం నత్తనడకన సాగుతున్నాయి. త్వరలోనే ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయి. అయినప్పటికీ పనుల పూర్తిపై ప్రభుత్వం దృష్టిసారించడం లేదు. ఐదు డిపార్ట్మెంట్ల పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది.

- నత్త నడకన కొన సాగుతున్న పనులు
- నిర్మాణానికి 150 కోట్లు మంజూరు
- రెండేండ్లు గడిచినా వినియోగం లోకి రాని వైనం
- త్వరలోనే ద్వితీయ సంవత్సరం తరగతులు
- పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వైద్యశాల ఏర్పాటుకు గత ప్రభుత్వం 100 సీట్ల పరిమితితో మెడికల్ కాలేజీ మంజూరు చేసి రూ.150 కోట్లు కేటాయిస్తున్నట్టు ప్రకటించింది. కానీ, ప్రభుత్వం మారాక ఆ ప్రతిపాదనలకు నేటికీ మోక్షం లభించట్లేదు. దీంతో వైద్య కళాశాల ప్రతిపాదనలపై నీలి నీడలు అలుముకుంటున్నాయి. రూ.32కోట్లతో మెడికల్ కళాశాల నిర్మాణ పనులకు 2022 మే 9న అప్పటి వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. భవనాలు పూర్తికాకున్నా 2023-24 విద్యా సంవత్సరంలో మెడికల్ కళాశాల ప్రథమ సంవత్సరం తరగతులకు సరిపడా గదులను ప్రత్యామ్నాయంగా సిద్ధం చేసి బోధన ప్రారంభించారు. కానీ, ఎంబీబీఎస్ పూర్తిచేయడానికి నాలుగేండ్లు పడుతుంది. అప్పటి వరకు ఇదే కళాశాలలో నాలుగు బ్యాచ్‌లకు సరిపడే డిపార్ట్మెంట్లు, తరగతి గదులు పూర్తి చేయాలి. ప్రస్తుతం పూర్తి చేసిన గదులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకే సరిపోతాయి. దీంతో నూతన విద్యార్థులకు ఇబ్బందులు తప్పట్లేదు. ప్రస్తుతం తరగతి గదుల బయటి వైపు ప్లాస్టింగ్ పనులు కొనసాగుతున్నాయి. ద్వితీయ సంవత్సరం నుంచి వినియోగంలోకి రావాల్సిన ఐదు డిపార్ట్మెంట్ల పనులను అసంపూర్తిగా నిలిపేశారు.

పునాదుల్లోనే క్రిటికల్ కేర్ భవనాలు

మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి కావాల్సిన నాలుగేండ్లకు 8 డిపార్ట్మెంట్లు ఉంటాయి. పూర్తిస్థాయి పరికరాలు ఒక్కొక్కటిగా డీఎంఈ నుంచి వస్తున్నాయి. దీనికి అనుబంధంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనాలు ఇంకా పునాదుల్లోనే ఉన్నాయి. వైద్య కళాశాలను ప్రస్తుతం తాత్కాలిక ఏర్పాట్లతో తరగతులు నిర్వహిస్తున్నా క్యాంపస్ నిర్మించాలన్న డిమాండ్ ఉంది. ఇందుకు గత ప్రభుత్వం మంజూర్‌నగర్ ప్రాంతంలోని వైద్య విధాన పరిషత్ ఆస్పత్రి వెనుక భాగాన 20 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. డిసెంబర్‌లో ప్రభుత్వం మారిన తర్వాత నిధుల కొరతతో కళాశాల ప్రతిపాదనలు ఆచరణలోకి రావట్లేదనే ఆరోపణలున్నాయి. ఆ స్థలంలో కళాశాల, విద్యార్థుల వసతి గృహాలు, బోధనా సిబ్బంది క్వార్టర్లు, క్యాంటీన్, ప్రయోగశాలలు నిర్మించాల్సి ఉంది. అలాగే మంజూర్‌నగర్‌లోని కలెక్టరేట్ పక్కన ఏడెకరాల స్థలంలో 2017లో రూ. 11 కోట్లతో ఎంసీహెచ్ ఆస్పత్రి భవనం నిర్మించారు. దీనినే మరో రెండు అదనపు అంతస్తులతో అభివృద్ధి చేసి అక్కడే 250 పడకల ఆస్పత్రి సేవలు అందించేందుకు సర్దుబాటు చేస్తారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఈనెల 16న నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్య కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదు. రెండు సంవత్సరాలుగా క్రితం ప్రారంభమైన పనులు నేటికీ పూర్తిగాకపోవడంతో వైద్య విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కళాశాల నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

- ఆత్మూరి శ్రీకాంత్, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



పనులు త్వరగా పూర్తి చేయాలి

మెడికల్ కళాశాల విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతున్నప్పటికీ కళాశాల నిర్మాణ పనులు పూర్తి కాకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కళాశాల, హాస్టల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి. లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించడానికి వెనుకడుగు వేయం.

-సోతుకు ప్రవీణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు

సన్న రకం ధాన్యం పండించాలని తీర్మానం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని గణపసముద్రం చెరువు ఆయకట్టు రైతులు సోమవారం సమావేశమయ్యారు. రైతులందరూ సన్న రకం ధాన్యాన్ని పండించాలని తీర్మానం చేసుకున్నారు. నేటి నుండి గణప సముద్రం చెరువు నుండి కాలువల నుండి నీటిని విడుదల చేశామని తెలిపారు. రైతులందరూ సకాలంలో నార్లు పోసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పీఏసీఎస్ వైస్ చైర్మన్ సిరిగినేని బాబురావు, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం సురేష్‌గౌడ్, గోరంట్ల ప్రశాంత్, పచిమట్ల స్వామి, కొమ్మర శ్రీనివాస్ రెడ్డి, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, గుర్రం తిరుపతి గౌడ్, చింతనిప్పుల మధు, మండ అశోక్, మేకల డబ్బులు బానోత్ రాజు, నారగాని సురేష్‌గౌడ్, దయ్యాల భద్రయ్య, మామిండ్ల సారంగపాణి పాల్గొన్నారు.

ఏటూరునాగారం
సీఐగా శ్రీనివాస్, ఎస్ఐగా తాజుద్దీన్





నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం నూతన సీఐగా అనుముల శ్రీనివాస్, ఎస్సైగా తాజుద్దీన్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. ఈ మేరకు నూతన సీఐగా శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. గతంలో చేసిన సిఐ రాజు నూతన సిఐకు స్వాగతిస్తూ బాధ్యతలు అప్పగించారు. ఎస్సైగా తాజుద్దీన్ బాధ్యతలు చేపట్టగా గతంలో ఎస్ఐగా చేసిన కృష్ణ ప్రసాద్ వాజేడు మండలం పేరూరు ఎస్సైగా బదిలీ అయ్యారు.

స్పోర్ట్స్ మెటీరియల్ అందజేత

ఇటీవల రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు సీఐ రాజు స్పోర్ట్స్ మెటీరియల్ తెప్పించి వారికి అందజేశారు. అయితే ఇటీవల నిర్వహించిన క్రీడల్లో రాష్ట్రస్థాయిలో గెలిచినట్లయితే క్రీడాకారులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేస్తానని సీఐ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు మాట నిలబెట్టుకుని బదిలీ అవుతూ కూడా స్పోర్ట్స్ మెటీరియల్ తెప్పించి కోచ్ పర్వతాల కుమారస్వామికి ఇద్దరు సిఐలు అందజేశారు.

కోటగుళ్ళలో డీఎస్పీ దంపతుల పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో సోమవారం భూపాలపల్లి డీఎస్పీ అవిరేనేని సంపత్‌రావు-విజయ దంపతులు స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. మొదట గణపతి పూజ నందీశ్వర స్వామి పూజ అనంతరం గణపేశ్వరునికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ అర్చకులు మటం గంగాధర్ వారిని ఘనంగా సన్మానించారు.

విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మల్హర్‌రావు మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, కొయ్యూర్ పోలీసుల కథనం ప్రకారం... రుద్రారం గ్రామానికి చెందిన దుద్దిళ్ల నిశాంత్(30) అతని ఇంటి వద్ద ఉన్న బోర్ మోటార్ వైరను సరిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై కిందపడిపోయాడు. చికిత్స నిమిత్తం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లగా అక్కడి వైద్యులు వంద పడకల ఆస్పత్రికి రెఫర్ చేశారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్టు చెప్పారు. కాగా మతునికి 4 నెలల క్రితమే వివాహం జరిగింది. నిశాంత్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య సృజన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు కొయ్యూర్ ఎస్ఐ నరేష్ తెలిపారు.

ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి



నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ములుగు జిల్లాలోని ముంపు ప్రాంత ప్రజలకు ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సూడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఎండీ దావూద్ అధ్యక్షతన పార్టీ జిల్లా కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. ములుగు జిల్లాలో గతంలో వరదలు వచ్చి కొండాయి, ప్రాజెక్ట్ నగర్ గ్రామాలలో 10మంది మరణించారని ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ ప్రమాదం సంభవించిందని గుర్తు చేశారు. ఏటూర్‌నాగారం నుండి మంగపేట వరకు కరకట్ట నిర్మాణం కోసం సర్వే చేపట్టారని ఇంతవరకు కరకట్ట నిర్మాణం జరగలేదన్నారు. గోదావరి ఉధృతంగా వస్తే గతంలో ఎదుర్కొన్న పరిస్థితి పునరావృతం అయ్యే అవకాశం ఉందన్నారు. గోదావరి పెరుగుతుందంటే చాలు అధికారులు ప్రదక్షిణలు చేస్తుంటారని ప్రభుత్వాన్ని విమర్శించారు. గతంలో వర్షాకాలంలో డెంగ్యూ జ్వరాలు వచ్చి అనేకమంది జిల్లాలో మరణించారని ఇప్పటికైనా రానున్న వర్షాకాలంలో ప్రమాదాలను గుర్తించి ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వైద్య శాఖ అధికారులు సిబ్బంది అటవీ గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి పర్యవేక్షించాలని కోరారు. గత సంవత్సరం వాజేడు మండలం జగన్నాధపురంలో ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించినా ఆలస్యంగా వైద్యం నిర్వహించారని, దానివల్ల రోగాలు తగ్గలేదని అన్నారు. గత ప్రభుత్వం తునికాకు బోనస్ రూ.200 కోట్లు విడుదల చేసినా ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈరోజు వరకు కూలీలకు బోనస్ జమ కాలేదన్నారు. ఈ విషయమై వెంకటాపురం, తాడ్వాయి, పస్రా కేంద్రాల్లో ఫారెస్ట్ రేంజ్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేసినా అటవీశాఖ అధికారులు స్పందించక పోవడం సిగ్గుచేటన్నారు. ములుగు జిల్లాలో పోడు భూముల సమస్య ఫారెస్ట్ రెవెన్యూ మధ్య 40 వేల ఎకరాలకు పైగా వివాదాస్పదంగా మరిందని, ఆ శాఖలు ఇప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. అటవీ హక్కు పత్రాలు కలిగిన భూముల్లో రైతులు ట్రాక్టర్లతో దున్నకుండా నిలిపివేస్తున్నారని ఇది ఫారెస్ట్ అధికారుల దుర్మార్గపు చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు ఇప్పటికైనా పరిష్కరించాలన్నారు. ఏజెన్సీ రైతులు పరిస్థితిని నిత్యం గమనిస్తున్న మంత్రి సీతక్క ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకట్ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు బీ రెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, పొదిళ్ల చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శీను, ఎండి గఫూర్ పాషా, జాగటి చిన్న, రాజేష్, చిరంజీవి ఇతరులు పాల్గొన్నారు .

త్యాగానికి ప్రతీక బక్రీద్

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
















నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని బాంబులగడ్డ(సీఆర్‌నగర్)లోని దర్గాలో ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ.. సమాజ హితం కోరి ప్రతి ఒక్కరూ నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ అందిస్తుందన్నారు. అనంతరం భూపాలపల్లి పట్టణంలో ఎమ్మెల్యే స్వయంగా పలువురు ముస్లిం సోదరుల ఇండ్లకు వెళ్లి షీర్ ఖుర్మా(సేమియాలు) రుచి చూసి, బాగుందని కితాబిచ్చారు. పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, రియాజ్, అహ్మద్, రహీం ఫాష, కరీం పాషా, సర్వర్ అహ్మద్, వాజిద్, ముస్లిం పెద్దలు తదితర నాయకులు పాల్గొన్నారు.

గణపురం : త్యాగానికి ప్రతీక బక్రీద్ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలం లోని చెల్పూర్ ఈద్గాలో ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో నిర్వహించిన బక్రీద్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈద్గాలో బోర్ వేయించి అభివృద్ధికి పాటుపడతానన్నారు. విలేజ్ ముస్లిం ప్రెసిడెంట్ హీమామ్, మజీద్ ప్రెసిడెంట్ షఫీ మోల్‌సాబ్, అంజత్, అక్బర్, జహీర్, అయూబ్, జాహెూర్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండల కేంద్రంలో సోమవారం ముస్లింలు రంజాన్ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. సోమవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు ఈద్గా వద్ద ముస్లింను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ రాణిబాయ్, జెడ్పీటీసీ గుడాల అరుణ, సింగిల్ విండో చైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ త్యాగాలకు ప్రతీకగా జరుపుకుంటారని అన్నారు.

గోవిందరావుపేట : బక్రీద్ పర్వదిన వేడుకలను మండల వ్యాప్తంగా సోమవారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పస్రా చల్వాయి, గోవిందరావుపేట గ్రామాల్లోని ఈద్గాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హిందూ ముస్లిం సోదరులు, పలు రాజకీయ పార్టీల నాయకులు మండల ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

తాడ్వాయి : మండల కేంద్రంతోపాటు తాడ్వాయి, కాటాపూర్, నార్లాపూర్ తదితర గ్రామాల్లో సోమవారం బక్రీద్ వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాడ్వాయి, కాటాపూర్ మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. తాడ్వాయి ఇమామ్ రెహ్మాన్, సదర్ అక్బర్, సభ్యులు రఫీ, యాకూబ్, సుజాయిద్దీన్, రియాజ్, షరీఫ్, రియాజ్, షఫీ, కాటాపూర్, ఇమామ్ సదర్ అక్రమ్, మీరాన్, ఆబిద్ హుస్సేన్, వహీద్, మొయినుద్దీన్, ముస్లిం మత పెద్దలు ముస్లింలు మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచెర్ల, కొయ్యూర్ గ్రామాల్లోని మసీదుల్లో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు.

చిట్యాల : మండల కేంద్రంలోని మజీద్ ఏ కౌసర్ ఆవరణలోని ఈద్గాలో సోమవారం ఘనంగా బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు జరుపుకున్నారు. మండలంలోని నవాబుపేట ఏఆర్ పల్లి సిఆర్‌పల్లి, తిరుమలాపూర్ గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకున్నారు. మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రాజ్ మహమ్మద్ పాల్గొని మాట్లాడుతూ ఈ పండుగ త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అజ్మత్ మియా జనరల్ సెక్రెటరీ హైదర్ పాషా, ఉపాధ్యక్షులు షఫీ పాషా, జాయింట్ సెక్రెటరీ అక్బర్, ట్రెజరర్ షేక్ హుస్సేన్, కమిటీ సభ్యులు శంషుద్దీన్, ఆటో అంకుష్ మునీర్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంతో పాటుగా మండలంలోని పలు గ్రామాల్లోని ముస్లింలు సోమవారం ఈద్గాల్లో ప్రార్థనలు చేసి బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

రేగొండ : మండలవ్యాప్తంగా సోమవారం బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. రేగొండ కబరస్తాన్ లోని ఈదాగకు వెళ్లి మత గురువు ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. అనంతరం ఒకరికి ఒకరు అలింగణం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం సోదరులు మహమ్మద్ అక్బర్, అన్వర్ రాజా సాహెబ్ అమీర్ అలీ, రహీం పాషా తాజుద్దీన్ మైనుద్దీన్ కమాలుద్దీన్, అంకు షావలి, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్క వాహన పూజ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క సోమవారం గట్టమ్మ ఆలయంను దర్శించుకున్నారు. అనంతరం కాన్వాయిలో రాష్ట్ర ప్రభుత్వం మంత్రులకు కేటాయించిన కొత్త వాహనం ల్యాండ్ కజర్ పూజ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని పూజలు చేశారు. మంత్రి కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

- మంత్రి డాక్టర్ దనసరి సీతక్క

నవతెలంగాణ - ములుగు

త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క సోమవారం ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు.

'పద్మావతి'కి మంత్రి సీతక్క ఘన నివాళి



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రానికి చెందిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కొత్తపల్లి ప్రసాద్ తల్లి పద్మావతి ప్రథమ వర్ధంతి సోమవారం నిర్వహించారు. మంత్రి సీతక్క హాజరై పద్మావతికి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

బక్రీద్ శుభాకాంక్షలు : మంత్రి శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బక్రీద్ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముస్లింలకు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం, దాతత్వం అనే సుగుణాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అల్లా పై విశ్వాసంతో జీవిస్తే అంతా మంచే జరుగుతుందనడానికి తండ్రీకొడుకులైన హజరత్ ఇబ్రహీం, ఇస్మాయిల్‌ల జీవిత చరిత్ర సాక్ష్యంగా నిలుస్తుందని వెల్లడించారు. శాంతియుతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని ముస్లింలకు పిలుపునిచ్చారు. మంథని నియోజకవర్గంతోపాటు ఈ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

'మావోయిస్టుల ఆచూకీ తెలపాలి'



నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో పనిచేస్తున్న మావోయిస్టుల ఆచూకీ తెలిపిన వారికి తగిన బహుమతి అందజేస్తామని, వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు. సోమవారం మహదేవపూర్ సూరారం అంబటిపెల్లి గ్రామాల్లోని ప్రధాన కూడలి లో మావోయిస్టులు ఉన్న వాల్ పోస్టర్లను అతికించి ప్రచారం నిర్వహించారు.